# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 30 పేజిలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం - 24 - జనవరి- 2025


## అమెరికాలో వేల సంఖ్యలో ఉగ్రవాదులు: ట్రంప్



- దేశాధ్యక్ష బాధ్యతలు తీసుకున్న తర్వాత పలు ఎగ్జిక్యూటివ్ ఆదేశాలపై ఆయన సంతకం
- దేశంలో వేల సంఖ్యలో ఉగ్రవాదులు ఉన్నారని, వేల వేల సంఖ్యలో హంతకులు కూడా ఉన్నారని,
- అమెరికాలో ప్రస్తుతం 11 వేల మంది హంతకులు జీవిస్తున్నట్లు చెప్పారు.

న్యూయార్క్: అమెరికాలో వేల సంఖ్యలో ఉగ్రవాదులు, హంతకులు ఉన్నట్లు దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. మాజీ అధ్యక్షుడు బైడెన్ అమలు చేసిన అనేక విధానాలను రద్దు చేయనున్నట్లు ఆయన చెప్పారు. మిగతా..2లో

## సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బహిరంగ లేఖ




- బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఇంకెంత కాలయాపన చేస్తారని ప్రశ్న
- రిజర్వేషన్లను పెంచుతామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా హామీ ఇచ్చిందన్న కవిత
- రాష్ట్ర ప్రభుత్వం వైఖరితో బీసీలకు అన్యాయం జరుగుతోందన్న ఎమ్మెల్సీ

హైదరాబాద్ :తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బహిరంగ లేఖ రాశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి మిగతా..2లో

## దావోస్ టూర్.. కీలక ఒప్పందాలు..

### లక్షల కోట్లల్లో పెట్టుబడులు

- దావోస్ పర్యటనలో భాగంగా పలు దిగ్గజ కంపెనీల అధిపతులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు.
- దాదాపు రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు
- దావోస్ పర్యటనలో రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి.
- దావోస్ పర్యటన ముగించుకొని స్వరాష్ట్రానికి రేవంత్ రెడ్డి బృందం పయనంకానుంది.
- కొత్త ఒప్పందాలతో 46 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం




హైదరాబాద్, జనవరి 23: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన విజయవంతంగా పూర్తైంది. దావోస్‌లో తెలంగాణకు పెట్టుబడులు వెల్లువెత్తాయి. మూడు రోజుల దావోస్ పర్యటనలో భాగంగా పలు దిగ్గజ కంపెనీల అధిపతులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా వారిని కోరారు. అలాగే పలు కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు కూడా ముందుకు వచ్చాయి. తెలంగాణాకు భారీగా పెట్టుబడులు ఆకర్షించడంలో తెలంగాణ రైజింగ్ బృందం సక్సెస్ అయింది.

## అదానీపై చర్యలకు చంద్రబాబుకు కచ్చితమైన సమాచారం కావాలంట అని షర్మిల



- అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్బీఐ స్పష్టంగా రిపోర్ట్ ఇచ్చిందని వ్యాఖ్య
- తక్షణమే ఏసీబీని రంగంలోకి దించాలని డిమాండ్

గౌతమ్ అదానీపై చర్యలకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కచ్చితమైన సమాచారం కావాలట అని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. సమాచారం ఉంటేనే చర్యలు తీసుకుంటారట అని ఎద్దేవా చేశారు. మిగతా..2లో

## లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా రూ.100 కోట్ల పెనాల్టీలు మాఫీ చేస్తున్నాం: ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డి

- ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డి మీడియా సమావేశం
- కేబుల్ ఆపరేటర్లపై గత ప్రభుత్వంలో అడ్డగోలుగా పెనాల్టీలు వేశారని వెల్లడి
- కనెక్షన్లపై అక్రమంగా రెంట్ వసూలు చేశారని ఆరోపణ



అమరావతి :ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డి నేడు మీడియా సమావేశం నిర్వహించారు. కేబుల్ ఆపరేటర్లపై గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ.100 కోట్ల పెనాల్టీలు వేశారని, ఇవాళ నారా లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా ఆ రూ.100 కోట్ల పెనాల్టీలు మాఫీ చేస్తున్నామని ప్రకటించారు. కేబుల్ ఆపరేటర్లపై భారీ మొత్తంలో జరిమానాలు విధించడం వెనుక రాజకీయ కక్షలు ఉన్నాయంటూ ఫిర్యాదులు వచ్చాయని, దీనిపై విచారణ జరిపామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అద్దెకు సెట్ టాప్ బాక్సులు ఇచ్చారని, ప్రతి నెల కనెక్షన్ కు రూ.59 చొప్పున అక్రమంగా రెంట్ వసూలు చేశారని ఆరోపించారు. ఈ రెంట్లను కూడా రద్దు చేస్తున్నామని అన్నారు. ఫైబర్ నెట్ బాక్సుల సరఫరాకు ఆసక్తి ఉన్నవారు ముందుకు రావొచ్చని జీవీ రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం ఫైబర్ నెట్ ప్లాన్స్ ను సమీక్షిస్తున్నామని చెప్పారు. వీలైనంత తక్కువ ధరకు ఫైబర్ నెట్ ను ప్రజలకు అందిస్తామని అన్నారు. పేదల కోసం ప్రత్యేకంగా ఫైబర్ నెట్ బేసిక్ ప్యాక్ ను ప్రవేశపెడామని వివరించారు. ప్రైవేటు రంగంతో పోల్చితే సగం ధరకే నాణ్యమైన సేవలు అందిస్తామని జీవీ రెడ్డి వెల్లడించారు. ఇక, తిరుమల కొండపై ఉచితంగా ఫైబర్ నెట్ సేవలు అందించాలని నిర్ణయించామని జీవీ రెడ్డి చెప్పారు.

## నారా లోకేష్‌పై మంత్రి అచ్చెన్నాయుడు కీలక వ్యాఖ్యలు





రాష్ట్రానికి సేవ చేయాలన్న ఉద్దేశ్యంతో నారా లోకేష్ రాజకీయాల్లోకి వచ్చారని

కూటమికి 164 స్థానాలు రావడంలో లోకేష్ ప్రధాన భూమిక పోషించారని

ఎవరూ వ్యక్తిగతంగా మాట్లాడటం మంచి విధానం కాదు...ఇదీ అందరూ పాటిస్తున్నాం"

## వాతావరణ శాఖ కీలక అలర్ట్..




తెలంగాణలో చలి పంజా విసురుతోంది. దీంతో తెల్లవారుజామున భారీగా మంచు పడుతోంది. రాత్రి వేళ.. చలి చంపేస్తోంది. అయితే తెలంగాణ వాసులకు చలి గాలుల నుంచి ఇప్పుడప్పుడే ఉపశమనం ఉండదు. అలాంటి వేళ.. భారత వాతావరణ విభాగం కీలక అప్ డేట్ ఇచ్చింది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. హైదరాబాద్ నగర ప్రజలకు శీతాకాలపు చలి గాలుల నుండి ఇప్పుడప్పుడే ఉపశమనం లభించే అవకాశం లేదు. అంతేకాదు..

## ఇటీవల విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్రం ప్యాకేజీ




సెయిల్ లో విలీనమే దీర్ఘకాలిక పరిష్కారం అవుతుందన్న వాదనలు

విలీనం చేసుకోబోమని సెయిల్ ఎక్కడా చెప్పలేదన్న శ్రీనివాసవర్మ

అయితే అందుకు కొంత సమయం కోరుతోందని వివరణ

ముందు, స్టీల్ ప్లాంట్ లాభాల బాట పట్టాల్సి ఉందంటోందని వెల్లడి

ఇటీవల విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్రం రూ.11.440 కోట్లతో ప్యాకేజి ప్రకటించిన సంగతి తెలిసిందే.

## ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డి సంచలన నిర్ణయం




విజయవాడ: సీఎం చంద్రబాబు దావోస్ పర్యటనల వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరిన్నీ పెట్టుబడులు వస్తున్నాయని ఏపీఎస్ ఎఫ్ఎల్ చైర్మన్ జీవీ రెడ్డి ఉద్ఘాటించారు. తండ్రి సీఎం అయినప్పటికీ మంత్రి నారా లోకేష్ సొంత కాళ్లపై నిలబడి ఎదిగారని తెలిపారు. విద్యా మంత్రిగా ఆ శాఖలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని చెప్పారు. ఏపీఎస్ ఎఫ్ఎల్‌కు పెట్టుబడులు వస్తున్నాయన్నారు. సిస్కో, సహా పలు సంస్థలు ఫైబర్ నెట్‌లో పెట్టుబడులు పెట్టేందుకు మందుకు వచ్చాయని చెప్పారు. జగన్ ప్రభుత్వంలో ఫైబర్ నెట్‌లో ఉద్యోగులను నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా , అక్రమంగా నియమించారని ఆరోపించారు.

## తెలుగు రాష్ట్రాల మధ్య నీళ్ల పంచాయతీపై సుప్రీంకోర్టుకు ఏపీ ప్రభుత్వం




- రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కేంద్రం పెద్దన్న పాత్రను పోషిస్తోంది.
- రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తమకు 70 శాతం నీటి వాటా ఉండాలని...
- రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణ మధ్యనే నీటి పంపకాలను తేల్చాలని, దానిపైనే విచారణ

ఢిల్లీ: తెలుగు రాష్ట్రాల మధ్య నదీజలాల పంపిణీపై వివాదాలు తలెత్తుతూనే ఉన్నాయి. ప్రధానంగా కృష్ణా నది జలాల వాటాపై ఇబ్బందులు ఎక్కువగానే ఉన్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కేంద్రం పెద్దన్న పాత్రను పోషిస్తోంది.

## ఫిబ్రవరి 6న ఏపీ కేబినెట్ భేటీ.

### ముగిసిన చంద్రబాబు దావోస్ పర్యటన

### ఈ అర్ధరాత్రి ఢిల్లీ చేరుకోనున్న చంద్రబాబు

### రేపు సాయంత్రం విజయవాడ రాక




దావోస్ పర్యటన ముగించుకున్న సీఎం చంద్రబాబు ఈ అర్ధరాత్రి 12.15 గంటలకు ఢిల్లీ చేరుకోనున్నారు. ఢిల్లీ ఎయిర్ పోర్టు నుంచి చంద్రబాబు నేరుగా 1 జన్ పథ్ లోని తన అధికారిక నివాసానికి వెళ్లనున్నారు. రేపు (జనవరి 24) చంద్రబాబు ఢిల్లీలో పలువురు కేంద్రమంత్రులు, ప్రముఖులను కలవనున్నారు. రేపు ఉదయం 11 గంటలకు చంద్రబాబు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ను కలవనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ తో భేటీ కానున్నారు. అనంతరం కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్, ప్రహ్లాద్ జోషితో సమావేశం కానున్నారు. అనంతరం, రేపు సాయంత్రం చంద్రబాబు విజయవాడ బయల్దేరి రానున్నారు.

## కాగ్నిజెంట్ నుంచి త్వరలోనే రాష్ట్రానికి గుడ్ న్యూస్: నారా లోకేశ్




- దావోస్ పర్యటన నుంచి చంద్రబాబు తిరుగుప్రయాణం
- నేడు కూడా దావోస్ లోనే ఉండనున్న లోకేశ్
- ఇవాళ కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్ తో లోకేశ్ భేటీ
- ఏపీ ప్రతిపాదనలపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామన్న రవికుమార్

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణమైనప్పటికీ, మంత్రి నారా లోకేశ్ దావోస్ లోనే ఉన్నారు. ఇవాళ ఆయన కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ సీఈవో ఎస్. రవికుమార్ తో దావోస్ బెల్వడేర్ లో భేటీ అయ్యారు. రవికుమార్ తో భేటీ అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... కాగ్నిజెంట్ టెక్నాలజీస్ నుంచి రాష్ట్రానికి త్వరలోనే గుడ్ న్యూస్ రాబోతోందని

## అమెరికాలో వేల సంఖ్యలో ఉగ్రవాదులు: ట్రంప్

మొదటి పేజి తరువాయి

దేశాధ్యక్ష బాధ్యతలు తీసుకున్న తర్వాత పలు ఎగ్జిక్యూటివ్ ఆదేశాలపై ఆయన సంతకం చేశారు. ఈ నేపథ్యంలో ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. దేశంలో ఉన్న డ్రగ్ కార్టల్స్‌ను విదేశీ ఉగ్ర సంస్థలుగా అభివర్ణించారు. హౌతీ రెబల్స్‌ను కూడా తీవ్రవాద గ్రూపుగా ట్రంప్ పేర్కొన్నారు. దేశంలో వేల సంఖ్యలో ఉగ్రవాదులు ఉన్నారని, వేల వేల సంఖ్యలో హంతకులు కూడా ఉన్నారని, వారందర్నీ అణిచివేయనున్నట్లు ట్రంప్ తెలిపారు. అమెరికాలో ప్రస్తుతం 11 వేల మంది హంతకులు జీవిస్తున్నట్లు చెప్పారు. దాంట్లో 48 శాతం మంది.. ఒకరి కన్నా ఎక్కువ మందిని హతమార్చినట్లు ఆయన పేర్కొన్నారు. విదేశాల్లో జైళ్లలో ఉన్న వారు అమెరికాకు వచ్చేస్తున్నట్లు తెలిపారు. వెనిజులాలో క్రైం రేటు 78 శాతం తగ్గినట్లు ట్రంప్ చెప్పారు. విదేశాల్లోని వీధి గ్యాంగ్‌లు ఇప్పుడు అమెరికాకు వచ్చేశాయని, ఆ ముఠాల ఆగడాలను కొలరాడో, లాస్ ఏంజిల్స్‌లో చూస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. పీవ్ రీసెర్చ్ సెంటర్ ప్రకారం.. అమెరికాలో 40 లక్షల మంది మెక్సికన్లు అక్రమంగా జీవిస్తున్నారు. 2022లో సరిహద్దు ద్వారా సుమారు లక్షన్నర మంది మెక్సికన్లు అమెరికాలోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది. అమెరికాకు వలస వెళ్తున్న వారిలో భారత్, చైనా, వెనిజులా, క్యూబా, బ్రెజిల్, కెనడా దేశస్థులు ఉన్నారు.

## కాగ్నిజెంట్ నుంచి త్వరలోనే
## రాష్ట్రానికి గుడ్ న్యూస్: నారా లోకేశ్

మొదటి పేజి తరువాయి

"శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ ను ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, బయో టెక్నాలజీ, రెన్యూవబుల్ ఎనర్జీలో డీప్ టెక్ హబ్ గా తీర్చిదిద్దాలని నిర్ణయించాం. విశాఖ, విజయవాడ, తిరుపతిలో 2.2 మిలియన్ చదరపు అడుగుల కో-వర్కింగ్ స్పేస్ అందుబాటులో ఉంది. కాగ్నిజెంట్ గ్రోత్ స్ట్రాటజీ, ప్రాంతీయ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా విశాఖపట్నం వంటి టైర్ -2 నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశాం. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటివాటిలో హై స్కిల్డ్ వర్క్ ఫోర్స్ ను తయారుచేయడానికి ఏపీ ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించాలని కోరాం" అని లోకేశ్ వివరించారు. కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్ మాట్లాడుతూ... కాగ్నిజెంట్ టెక్నాలజీస్ లో పనిచేస్తున్న 80 వేల మంది ఉద్యోగులను టైర్ -1 నుంచి టైర్ -2 నగరాలకు మార్చేందుకు ప్రణాళికలను ప్రకటించామని తెలిపారు. గ్లోబల్ స్కిల్ ఇనిషియేటివ్ లో భాగంగా జనరేటివ్ ఏఐ అధునాతన సాంకేతిక నైపుణ్యాల్లో 10 లక్షల మందికి సాధికారిత కల్పించాలని లక్ష్యంగా నిర్ణయించామని వెల్లడించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని రవికుమార్ తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బహిరంగ లేఖ

ఇంకెంతకాలం తాత్సారం చేస్తారని కవిత ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కులగణన పూర్తి చేసి రిజర్వేషన్లను పెంచుతామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంకా అమలు చేయలేదని మండిపడ్డారు. బీసీలకు ప్రతి సంవత్సరం రూ.20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.1 లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చారని, కానీ గత బడ్జెట్‌లో అరకొర కేటాయింపులు చేశారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే కామారెడ్డి డిక్లరేషన్‌ను ఉల్లంఘించారన్నారు. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల బీసీ వర్గాల్లో ఏమాత్రం విశ్వాసం లేదని విమర్శించారు. ఈ వైఖరితో రాష్ట్రంలో బీసీలకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రధాన హామీ అయిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించడం అమలు చేయడం లేదన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే అమలు చేస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో పేర్కొన్నారని తెలిపారు. బీసీ గణనను అశాస్త్రీయంగా నిర్వహించారని, డెడికేటెడ్ కమిషన్ పేరిట కాలయాపన చేసే ఆలోచన కనిపిస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలు అంటే చులకన ఎందుకని ప్రశ్నించారు. రాష్ట్రంలో గ్రామపంచాయతీల పదవీకాలం ముగిసి దాదాపు ఏడాది అవుతోందని, మండల, జిల్లా పరిషత్‌ల పదవీకాలం కూడా ముగిసిందని గుర్తు చేశారు. కానీ రిజర్వేషన్లను పెంచి ఎన్నికలను నిర్వహించాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని విమర్శించారు. బీసీలకు ఇచ్చిన హామీ మేరకు రిజర్వేషన్లను 42 శాతం పెంచాల్సిందే అన్నారు.

## వాతావరణ శాఖ కీలక అలర్ట్..

మొదటి పేజి తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లో వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ సైతం ప్రకటించింది. ఇక ఉష్ణోగ్రతలు రాత్రి పూట 11 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గే అవకాశం ఉందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ఆదిలాబాద్, కొమరం భీమ్, మంచిర్యాలు, నిర్మల్, పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్, ములుగు, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, ఉమ్మడి వరంగల్ జిల్లా, వికారాబాద్, మేడ్చల్ - మల్కాజిగిరి, హైదరాబాద్‌తో సహా తెలంగాణలోని వివిధ జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. ఇక రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, జనగాం, మహబూబాబాద్, భద్రాద్రి, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాలకు సైతం ఇదే వాతావరణం వర్తిస్తోందని స్పష్టం చేసింది. అయితే తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ ప్రకారం.. సంగారెడ్డి జిల్లాలో బుధవారం అత్యల్ప కనిష్ఠ ఉష్ణోగ్రత 9.3 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. మరోవైపు తెలంగాణలో ఉదయం పూట భారీగా చలి వేస్తోంటే.. మధ్యాహ్నం మాత్రం ఎండలు మాత్రం మండిపోతున్నాయి. ఇంకా ఉదాహరణగా చెప్పాలంటే.. ఉదయం పూట ఉష్ణోగ్రతలు10 డిగ్రీల లోపే ఉంటున్నాయి. కానీ మధ్యాహ్నం కాగానే ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతోంది. మధ్యాహ్నం సమయంలో ఉష్ణోగ్రతలు 30 డిగ్రీల వరకు నమోదు అవుతోంది. హైదరాబాద్‌లో కనిష్ఠంగా16 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతోంటే.. గరిష్టంగా 32 డిగ్రీలు నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ చెప్పింది. అయితే ఈ భిన్న వాతావరణం వల్ల ప్రజలు.. సీజనల్ వ్యాధులతోపాటు ఇతర ఇబ్బందులకు గురయ్యే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది.

## ఇటీవల విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్రం ప్యాకేజీ

మొదటి పేజి తరువాయి

కూటమి ప్రభుత్వ పెద్దలు ఈ ప్యాకేజీని స్వాగతిస్తుండగా, విశాఖ స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేయడం, సొంతంగా ఉక్కు గనులు కేటాయించడమే దీర్ఘకాలిక పరిష్కారం అవుతుందని వివిధ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ నేపథ్యంలో, కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇప్పటికిప్పుడు విశాఖ ఉక్కు పరిశ్రమ విలీనానికి సెయిల్ అభ్యంతరం చెబుతోందని కేంద్ర ఉక్కు శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ కు ప్రస్తుతం ప్యాకేజీ ప్రకటించారని, కాబట్టి స్టీల్ ప్లాంట్ లాభాల బాట పట్టిన తర్వాతే విలీనం గురించి ఆలోచిస్తామని సెయిల్ స్పష్టం చేసిందని వివరించారు. అంతేతప్ప, స్టీల్ ప్లాంట్ ను ఎప్పటికీ విలీనం చేసుకునేది లేదని సెయిల్ ఎక్కడా చెప్పలేదని, దీనిపై జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని శ్రీనివాసవర్మ స్పష్టం చేశారు. "సెయిల్ చెబుతున్నది ఇదే. విశాఖ స్టీల్ ప్లాంట్ నష్టాల్లో ఉంది కాబట్టి మీరు ప్యాకేజీ ఇవ్వండి... మేనేజ్ మెంట్ మాకు అప్పగించండి అని సెయిల్ చెబుతోంది. మీరిచ్చిన ప్యాకేజితో మేం మేనేజ్ మెంట్ చేసి ఆ ఉక్కు కర్మాగారాన్ని ఒక సక్రమ మార్గంలోకి తీసుకువచ్చేందుకు, నష్టాల నుంచి గట్టెక్కించేందుకు ప్రయత్నం చేస్తాం... నష్టాల నుంచి బయటికి తీసుకువచ్చాకే విశాఖ ఉక్కు పరిశ్రమను విలీనం చేసుకునే ప్రక్రియ గురించి ఆలోచిస్తాం... అంతే తప్ప ఉన్నపళంగా ఫ్యాక్టరీని విలీనం చేసుకోలేం... అందుకు కొంత సమయం పడుతుంది అని సెయిల్ చెబుతోంది" అని శ్రీనివాసవర్మ వివరించారు. దీన్నిబట్టి, విశాఖ ఉక్కు పరిశ్రమను విలీనం చేసుకోవడంపై సెయిల్ సిద్ధంగానే ఉందని అర్థమవుతోందని, విలీనం చేసుకోవడంలేదనే మాట వాస్తవం కాదని స్పష్టం చేశారు.

## ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డి సంచలన నిర్ణయం

మొదటి పేజి తరువాయి



ఏపీఎస్ ఎఫ్ఎల్‌లో మరో 200 మందిని ఉద్యోగులను తొలగించామని చెప్పారు. ఇప్పటి వరకు తొలగించిన ఉద్యోగుల సంఖ్య 600 కు చేరిందని అన్నారు. పారదర్శక విధానంలో ఉద్యోగాల నియామకాలు చేస్తామని స్పష్టం చేశారు. జాబ్ నోటిఫికేషన్లు ఇచ్చి సమర్థత, అర్హత ఉన్నవారికే ఉద్యోగాలిస్తామని ప్రకటించారు. జగన్ ప్రభుత్వంలో కొందరు కేబుల్ ఆపరేటర్లపై రూ.100 కోట్లు పెనాల్టీలు వేశారని అన్నారు. నారా లోకేష్ జన్మదినం సందర్భంగా రూ. 100 కోట్ల పెనాల్టీలను మాఫీ చేస్తున్నామని ప్రకటించారు. వైసీపీ ప్రభుత్వంలో వినియోగదారులకు రెంటల్ పేరిట బాక్స్‌లు ఇచ్చారని అన్నారు. ప్రతి నెల ప్రతి కనెక్షన్‌కు రూ.59ల చొప్పున అక్రమంగా వసూలు చేశారని ఆరోపించారు. లోకేష్ జన్మదినం సందర్భంగా రెంటల్స్ వసూలు మొత్తాన్ని రద్దు చేస్తున్నామని అన్నారు.

బాధ్యులపై చర్యలు..

"జగన్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. మేము రాజకీయం కోసం అడ్డగోలు ఆరోపణలు చేయం. ఆధారాలతోనే అక్రమార్కులపై చర్యలు తీసుకుంటాం. వైసీపీ ప్రభుత్వం ఫైబర్ నెట్‌ను రూ. 900 కోట్ల నష్టాలు మిగిల్చి రూ.1260 కోట్లు అప్పుల పాల్జేసిందని ఆరోపించారు. ఏపీఎస్ ఎఫ్ఎల్‌ను అభివృద్ధి చేసేందుకు రూ.2500కోట్లు పెట్టుబడులు కావాలి .. నిధుల సమీకరణ చేస్తున్నాం. ఏపీఎస్ ఎఫ్ఎల్‌కు సెట్ టాప్ బాక్సులు సరఫరా చేసేందుకు ఆసక్తి ఉన్నవారు ముందుకు రావాలి. పూర్తిగా పారదర్శకంగా విచారణ జరుపుతున్నాం. ఏపీఎస్ ఎఫ్ఎల్ ప్లాన్లను రివైజ్ చేస్తాం. వీలైనంత తక్కువ ధరకు ఫైబర్ నెట్‌ను ప్రజలకు అందిస్తాం . పేదల కోసం బేసిక్ ప్యాకేజీని తక్కువ ధరకు అందిస్తాం. ప్రైవేటు వారితో పోల్చితే సగం ధరలకే నాణ్యమైన సేవలను అందించేందుకు మేం సిద్ధం. ప్రైవేటు ఆపరేటర్ల కంటే తక్కువ ధరకే ఇంటర్నెట్‌తో కూడిన కేబుల్ సేవలు అందిస్తాం. తిరుమల కొండపై ఉన్న అన్ని కార్యాలయాలు, దుకాణాలు, ఇళ్లకు ఉచితంగా ఏపీ ఎస్ఎఫ్ ఎల్ కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం"


## అదానీపై చర్యలకు చంద్రబాబుకు
# కచ్చితమైన సమాచారం కావాలంట అని షర్మిల

మొదటి పేజి తరువాయి



బాబు గారి మాటలు ఈ దశాబ్దపు అతి పెద్ద జోక్ అని అన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉండగా ఏ సమాచారంతో విద్యుత్ ఒప్పందాలపై కోర్టుకి వెళ్ళారు? అదానీతో చేసుకున్న ఒప్పందాల్లో అవినీతి దాగి ఉందని ఎందుకు అన్నారు? అదానీ పవర్ ఎక్కువ రేటు పెట్టి కొనడంతో రాష్ట్ర ప్రజలపై లక్ష కోట్ల రూపాయలు భారం పడిందని ఎందుకు చెప్పారు? తాడేపల్లి ప్యాలెస్ వేదికగా రాష్ట్రాన్ని అదానీకి దోచి పెడుతున్నారు అని ఎందుకు ఆరోపణలు చేశారు? అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉండగా అదానీ మీకు శత్రువు... అధికారంలోకి రాగానే అదే అదానీ మిత్రుడయ్యాడని షర్మిల విమర్శించారు. గత ప్రభుత్వం సెకీతో చేసుకున్న ఒప్పందంలో అవినీతి జరిగిందని, అదానీ పవర్ తో చేసుకున్న అగ్రిమెంట్ వెనుక స్వయంగా మాజీ ముఖ్యమంత్రి (జగన్) రూ. 17 వందల కోట్లు ముడుపులు తీసుకున్నారని అమెరికన్ దర్యాప్తు సంస్థ ఎఫ్బీఐ స్పష్టంగా రిపోర్ట్ ఇచ్చిందని తెలిపారు. అమెరికన్ కోర్టుల్లో అదానీపై కేసులు కూడా పెట్టారని... ఇంత తతంగం నడుస్తుంటే, అన్ని ఆధారాలు కళ్ళ ముందు కనిపిస్తుంటే, అదానీ మోసానికి రాష్ట్రమే అడ్డాగా మారితే, మాజీ ముఖ్యమంత్రి నేరుగా అవినీతిలో భాగంగా ఉంటే, కచ్చిత సమాచారం కావాలని చంద్రబాబు అడగటం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నట్లేనని అన్నారు. అధికారం దగ్గర పెట్టుకుని నిజాలు నిగ్గు తేల్చాల్సిన బాధ్యతను మరిచారని దుయ్యబట్టారు. కనీసం ఒప్పందాల్లో ఏం జరిగిందో తేల్చడానికి ఏసీబీని సైతం రంగంలోకి దించకపోవడం... అదానీని కాపాడుతున్నారు అనే దానికి నిదర్శనమని చెప్పారు. అదానీపై చర్యలకు భయపడుతున్నారు అనేది నిజమని... మోదీ డైరెక్షన్ లో విషయాన్ని పక్కదారి పట్టించారు అనేది వాస్తవమని అన్నారు. అదానీతో మీకు కూడా రహస్య అజెండా లేకపోతే, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు మీకు ముఖ్యం అనుకుంటే, లక్ష కోట్ల రూపాయలు భారం పడే అదానీ విద్యుత్ ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. అదానీ వ్యవహారంపై ఏసీబీని రంగంలోకి దించాలని అన్నారు. నిజానిజాలు ఏంటో నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.

## తెలుగు రాష్ట్రాల మధ్య నీళ్ల పంచాయతీపై సుప్రీంకోర్టుకు ఏపీ ప్రభుత్వం



మొదటి పేజి తరువాయి

అయితే జల జగడంపై మరోసారి సుప్రీంకోర్టు తలుపును ఏపీ ప్రభుత్వం తట్టింది. కృష్ణా ట్రిబ్యునల్‌పై సుప్రీంకోర్టులో ఫిబ్రవరి 13న విచారణ జరగనుంది. కృష్ణా ట్రిబ్యునల్ నీటి పంపకాల వ్యవహారంపై సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం మెన్షన్ చేసింది. ట్రిబ్యునల్ ముందు దాఖలైన రెండు రిఫరెన్స్‌ల విచారణ వ్యవహారంపై సుప్రీంకోర్టును ఏపీ ప్రభుత్వం ఆశ్రయించింది. 2023 అక్టోబర్ 23వ తేదీన విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌పై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. విభజన చట్టం ప్రకారం నీటి వాటాల పంపకంపై రెండు రిఫరెన్స్‌లను ట్రిబ్యునల్‌లో రెండు తెలుగు రాష్ట్రాలు దాఖలు చేశాయి. మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ మధ్య నీటి పంపకాలు చేస్తూ... ఇప్పటికే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు వెలువరించింది. 2014లో రాష్ట్ర విభజన తర్వాత తలెత్తిన కృష్ణా నదీ నీటి పంపకాలపై ట్రిబ్యునల్‌ను తెలంగాణ ప్రభుత్వం ఆశ్రయించింది. కృష్ణానది తమ భూభాగంలోనే ఎక్కువ ప్రవహిస్తుంది కాబట్టి... రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తమకు 70 శాతం నీటి వాటా ఉండాలని... లేనిపక్షంలో రెండు రాష్ట్రాలకు 50 శాతం చొప్పున నీటిని పంపిణీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ వ్యవహారంపై ట్రిబ్యునల్ తేల్చక ముందే... 2023 అక్టోబర్ 10న కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణ మధ్యనే నీటి పంపకాలను తేల్చాలని, దానిపైనే విచారణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ... సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం పిటిషన్‌ను దాఖలు చేసింది. తమ ముందు ఉన్న రెండు రిఫరెన్స్‌లలో... 2023లో కేంద్రం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ రిఫరెన్స్ పైనే ముందుగా విచారణ చేపడుతామని ఈనెల 16న కృష్ణా ట్రిబ్యునల్ తేల్చి చెప్పింది. ట్రిబ్యునల్ తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం ప్రస్తావించింది. ఫిబ్రవరి 19న ట్రిబ్యునల్ రెండు రిఫరెన్స్‌లనే విచారణకు తీసుకుంటామని చెప్పిన విషయాన్నిసుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లింది. తమ పిటిషన్‌పై త్వరగా విచారణ చేపట్టాలని ఏపీ న్యాయవాదులు కోరారు. ఏపీ ప్రభుత్వం ప్రస్తావనను పరిగణనలోకి జస్టిస్ సూర్యకాంత్ , జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌ల ధర్మాసనం తీసుకుంది. ఫిబ్రవరి 13న మధ్యాహ్నం 2గంటలకు తదుపరి విచారణను చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది.

## నారా లోకేష్‌పై మంత్రి అచ్చెన్నాయుడు కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి



విశాఖపట్నం: ఏపీ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం నేడు. ఈ సందర్భంగా లోకేష్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. మంత్రి అచ్చెన్నాయుడు లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లోకేష్‌పై మంత్రి అచ్చెన్నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి సేవ చేయాలన్న ఉద్దేశ్యంతో నారా లోకేష్ రాజకీయాల్లోకి వచ్చారని అన్నారు. టీడీపీ కార్యకర్తల సంక్షేమానికి లోకేష్ విశేషంగా కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా లోకేష్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 2019 ఎన్నికల తర్వాత దుర్మార్గమైన వ్యక్తి రాష్ట్రానికి సీఎం అయ్యారని విమర్శించారు. ఆ సమయంలో టీడీపీ పార్టీ నేతలు, కార్యకర్తలను వైసీపీ నేతలు తీవ్రంగా వేధించారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఈ సమయంలో యువగళం పాదయాత్ర చేసి పార్టీ నేతలకు, కార్యకర్తలకు లోకేష్ ధైర్యాన్ని ఇచ్చారని చెప్పారు. కూటమికి 164 స్థానాలు రావడంలో లోకేష్ ప్రధాన భూమిక పోషించారని ఉద్ఘాటించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏపీకి భారీగా పెట్టుబడులు, పరిశ్రమలు వస్తున్నాయని తెలిపారు. "ఎవరు వద్దన్నా, కాదన్నా... టీడీపీకి చంద్రబాబు తర్వాత నాయకుడు లోకేష్. ఏ చిన్న పిల్లవాడిని అడిగినా ఈ విషయాన్నే చెబుతాడు... ఇందులో ఏ వివాదం లేదు. ఏ నిర్ణయాలు అయినా కూటమి పెద్దల నిర్ణయం తర్వాతే అమలు చేస్తాం. ఎవరూ వ్యక్తిగతంగా మాట్లాడటం మంచి విధానం కాదు...ఇదీ అందరూ పాటిస్తున్నాం" అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కాగా.. మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. లోకేష్‌కు రాజకీయ, సినీ ప్రముఖులు విషెస్ చెబుతున్నారు. దీంతో పాటు తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు కూడా లోకేష్‌కు పుట్టిన రోజు వేడుకలను వాడవాడలా జరుపుతున్నారు. ఏపీ వ్యాప్తంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా నియోజకవర్గాల్లో కేక్ కటింగ్ చేసి, రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో లోకేష్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. టీడీపీ కేంద్ర కార్యాలయంలో లోకేష్ బర్త్‌డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను జరిపారు. అలాగే రక్తదాన శిబిరం నిర్వహించారు.

# దావోస్ టూర్.. కీలక ఒప్పందాలు..

మొదటి పేజి తరువాయి




మొత్తం పది కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందాలు చేసుకుంది. దాదాపు రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. కొత్త ఒప్పందాలతో 46 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. తెలంగాణ ఏర్పాటు తర్వాత రికార్డు స్థాయిలో పెట్టుబడుల ఒప్పందాలు జరిగాయి. గత ఏడాది దావోస్ పర్యటనలో రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అయితే గత ఏడాదితో పోలిస్తే పెట్టుబడులు మూడింతలు మించాయని చెప్పుకోవచ్చు. మరోవైపు ఈరోజుతో సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన ముగియనుంది. ఈరోజు సాయంత్రం దావోస్ పర్యటన ముగించుకొని స్వరాష్ట్రానికి రేవంత్ రెడ్డి బృందం పయనంకానుంది. రేపు (శుక్రవారం) హైదరాబాద్‌కు సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ రైజింగ్ బృందం చేరుకోనుంది.

**లవ్ ప్రపోజల్‌ను తిరస్కరించినా.. ఎలా ఒప్పించాడంటే..**

**పది ప్రముఖ సంస్థలు ఇవే..**

1. సన్ పెట్రో కెమికల్స్: భారీ పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్తు, సోలార్ విద్యుత్తు ప్రాజెక్టుల ఏర్పాటు. నాగర్ కర్నూలు, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో ప్లాంట్లు. 3400 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రో విద్యుత్తు. 5440 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటు. రూ. 45,500 కోట్ల పెట్టుబడులు, 7,000 ఉద్యోగాలు 2.అమెజాన్ వెబ్ సర్వీసెస్: ఏఐ, క్లౌడ్ సర్వీసెస్ డేటా సెంటర్లలోభారీ పెట్టుబడులు. రూ. 60,000 కోట్లు. 3. కంట్రోల్ ఎస్ : తెలంగాణలో అత్యాధునిక ఏఐ డేటాసెంటర్ క్లస్టర్. 400 మెగా వాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్. రూ. 10,000 కోట్లు, 3,600 మందికి ఉపాధి. 4. జేఎస్ డబ్ల్యూ సంస్థ: రాష్ట్రంలో మానవరహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్ - రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తెలంగాణ అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు క్రియాశీలంగా మారనుంది. రూ.800 కోట్ల పెట్టుబడులు, 200 ఉద్యోగాలు. 5. స్కైరూట్ ఏరో స్పేస్: తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ మరియు టెస్టింగ్ యూనిట్ ఏర్పాటు. రూ.500 కోట్ల పెట్టుబడులు. 6. మేఘా ఇంజనీరింగ్ మూడు కీలక ఒప్పందాలు. రాష్ట్రంలో 2160 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ఇంధన ఉత్పత్తి ప్రాజెక్ట్. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ ప్రాజెక్టు. అనంతగిరిలో వరల్డ్ క్లాస్ లగ్జరీ వెల్నెస్ రిసార్ట్. రూ.15000 కోట్ల పెట్టుబడులు, 5250 మందికి ఉపాధి. 7. హెచ్‌సీఎల్ టెక్ సెంటర్: హైటెక్ సిటీలో3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హెచ్‌సీఎల్ కొత్త క్యాంపస్. 5000 మందికి ఉపాధి. 8. విప్రో : హైదరాబాద్‌లో విప్రో కంపెనీ విస్తరణ. గోపనపల్లి క్యాంపస్‌లో కొత్త ఐటీ సెంటర్. 5,000 మందికి ఉద్యోగాలు. 9. ఇన్ఫోసిస్: హైదరాబాద్‌లో ఇన్ఫోసిస్ క్యాంపస్ విస్తరణ. పోచారంలో ఐటీ క్యాంపస్‌లో కొత్త సెంటర్. రూ. 750 కోట్ల పెట్టుబడులు, 17,000 ఉద్యోగాలు. 10. యూనిలివర్ కంపెనీ: కామారెడ్డి జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ, రిఫైనింగ్ యూనిట్. రాష్ట్రంలో బాటిల్ క్యాప్‌లను ఉత్పత్తి చేసే కొత్త తయారీ యూనిట్ ఏర్పాటు. దాదాపు వెయ్యి ఉద్యోగాలు.

# ట్రిపుల్ ఐటీలో క్యాంటిన్లు ఏర్పాటు చేయాలి



- వేంపల్లె : ఆర్జీయూకేటీ యూనివర్సిటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ, ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ల్లో విద్యార్థుల కొరకు క్యాంటీన్లు, సూపర్ మార్కెట్లను ఏర్పాటు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా, జిల్లా ఉపాధ్యక్షుడు దాదాపీర్ లు కోరారు. బుధవారం వేంపల్లెలో వారు విలేకరులతో మాట్లాడుతూ గతంలో ట్రిపుల్ ఐటీల్లో ఉన్న క్యాంటీన్లు, సూపర్ మార్కెట్లను మూసి వేయడం వలన విద్యార్థులు అవసరమైన వస్తువులు కొనుగోలు చేసేందుకు ఇబ్బందిగా మారినట్లు చెప్పారు. క్యాంటీన్లు, సూపర్ మార్కెట్ లేక పోవడంతో ట్రిపుల్ ఐటీల్లో పని చేసే అధ్యాపకులకు, విద్యార్థులకు కష్టాలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ట్రిపుల్ ఐటీల్లో ఎక్కువ మంది బాలికలు చదువు కొంటున్నారని చెప్పారు. క్యాంటీన్లు ఉన్నప్పుడు ప్రతి రోజూ సాయంత్రం పూట విద్యార్థులు, అధ్యాపకులు స్నాక్స్ తినేందుకు క్యాంటీన్లు వద్దకు వెళ్లి ఆకలిని తీర్చుకోవడం జరిగేది అన్నారు. అలాగే సూపర్ మార్కెట్ కు వెళ్లి అవసరమైన వస్తువులు ను కూడ కొనుగోలు చేసుకొనే వారని చెప్పారు. క్యాంటీన్లుపై రాజకీయ ప్రభావం ఉండడంతో ఉన్న క్యాంటీన్లు మూసి వేయడం జరిగిందని చెప్పారు. ట్రిపుల్ ఐటీలపై రాజకీయ జోక్యం లేకుండా చేయాలని చెప్పారు. దాదాపు 8 నెలల నుండి ఒంగోలు, ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీల్లో క్యాంటీన్లు, సూపర్ మార్కెట్ లను మూసి వేయడం శోచనీయమన్నారు. ఏ వస్తువు కావాలన్నా ఆన్ లైన్ లో బుక్ చేసుకోవాల్సిన పరిస్థితి విద్యార్థులకు, అధ్యాపకులకు నెలకొందని చెప్పారు. క్యాపస్ అవరణంలో ఉన్న క్వార్టర్స్ లో నివాసం ఉంటున్న అధ్యాపకులకు చెందిన పిల్లలకు కూడ పాలు కావాలన్నా దొరికే పరిస్థితి ఉందని కాబట్టి అధికారులు జోక్యం చేసుకొని ట్రిపుల్ ఐటీల్లో క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని కోరారు. ట్రిపుల్ ఐటీ అధికారుల నిర్లక్ష్యం ధోరణితో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి అధికారులు క్యాంటీన్లు, సూపర్ మార్కెట్ లను వెంటనే తెరపించాలని కోరారు.

# నేడు మోరీయా ప్రార్థన మందిరం ప్రారంభం




వేంపల్లె : మండలంలోని కుమ్మరాంపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన మోరీయా ప్రార్థన మందిరాన్ని గురువారం ప్రారభిస్తున్నట్లు మందిరం నిర్వహకురాలు రత్నకుమారి, భాస్కర్ రావులు ఒక ప్రకటనలో తెలిపారు. మోరీయా ప్రార్థన మందిరాన్ని ప్రారంభించేందుకు హైదరాబాద్ కు చెందిన హెబ్రోన్ దైవ సేవకులు మత్తయి, కడపకు చెందిన దైవ సేవకులు ఆనంద్ రాజ్ లు విచ్చేస్తున్నట్లు చెప్పారు. మోరీయా ప్రార్థన మందిరం ప్రారంభం అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరుగుతుందని చెప్పారు. అందరి సహకారంతో ప్రార్థన మందిరాన్ని నిర్మించినట్లు చెప్పారు. అలాగే కార్యక్రమానికి విచ్చేసిన వారందరికి భోజన సౌకర్యం కూడ కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

# పాతర్లపల్లి హైస్కూల్ ఎంఎల్ఏ ఆకస్మిక తనిఖీ



రణస్థలం : రణస్థలం మండలం పాతర్లపల్లి హైస్కూల్ ను బుధవారం ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ ఈ ఆర్) ఆకస్మికంగా తనిఖీ చేశారు, పాఠశాల తరగతి గదుల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత గురించి



సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు, విద్యార్థుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి నవ సమాజ నిర్మాణానికి, బావితరాల బంగారు బవిష్యత్ కి ఉపాధ్యాయు లదే ప్రముఖ పాత్రని ఎన్ ఈ ఆర్ అన్నారు. విద్యార్థుల సమస్యల విషయమై సంబంధిత అధికారులు తమ దృష్టికి తీసుకువస్తే అందరమూ కలసి సమస్య పరిస్కారానికి ఆలోచన చేసే అవకాశం వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కూటమి నేతలు పాల్గొన్నారు.

# ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

## -డిడి రమేష్ రెడ్డి



కూడేరు : పశుపోషకులు ,రైతులు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆ శాఖ అనంతపురం డివిజన్ డిడి రమేష్ రెడ్డి సూచించారు. బుధవారం కూడేరు మండల పరిధిలోని కొర్రకోడు , బ్రాహ్మణపల్లి గ్రామాల్లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించారు .ఈ శిబిరాలను ఆయన ఆకస్మికంగా తనఖీ చేశారు .పశువులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు.ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే పశువులు వ్యాధుల బారిన పడకుండా రక్షించుకోవచ్చుని పశువుల పెంపకం దారులకు ,రైతులకు ఆయన సూచించారు.



ఉచిత పశు ఆరోగ్య శిబిరాల ద్వారా పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు శ్రీనివాసులు ,శ్వేత , ఎల్ఎస్ఏ భాగ్యలక్ష్మి , ఏహెచ్ఏలు దామోదర్ ,రఘువర్ధన్, రామాంజనేయులు , భవాని సుబ్బరాయుడు ,రాఘవ సర్దార్ భాష తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితికి ఒక మోడల్ ప్రైమరీ పాఠశాల అవసరం



రణస్థలం : పంచాయతీ కి ఒక మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు అవసరం అనే అంశాన్ని విద్యాశాఖామంత్రి దృష్టికి తీసుకు వెళ్లాలని ఎచ్చర్ల నియోజక వర్గం పరిధి విద్యాశాఖ అధికారులు స్థానిక శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ ఈ ఆర్) గారికి విజ్ఞప్తి చేశారు. విద్యాశాఖ లో సమూల మార్పులే లక్ష్యంగా కృషి చేస్తున్న మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు గారు.. జీవో 117 పై ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు గారు ఇచ్చిన రెప్రజెంటేషన్ పై స్పందించి జీవో రద్దు చేయాలని నిర్ణయం పై స్వాగతిస్తున్నామనీ, అందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని.. మరియు ప్రతి పంచాయతీ కి ఒక మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు ప్రతిపాదన అంశాన్ని విద్యాశాఖామంత్రి వారి దృష్టికి తీసుకొని వెళ్లాల్సిందిగా విద్యాశాఖ అధికారులు ఎమ్మెల్యే గారికి బుధవారం కోరారు.

# నిత్యాన్నదన పథకానికి విరాళం

చక్రాయపేట : గండి క్షేత్రం లో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి దాతలు 50 వేలు విరాళంగా ఇచ్చారు.అన్నమయ్య జిల్లా కలకడ మండలం దేవులపల్లి కి చెందిన పోలితి అంజనకుమార్ ఆయన సతీమణి మేనకా దేవీ లు 50,116 ల నగదును ఆలయ అధికారులకు అందజేశారు.వారికి కండువా తో సన్మానించి స్వామి వారి దర్శనం చేయించారు ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో గండి క్షేత్రం మాజీ చైర్మన్ కల్లూరి వెంకటస్వామి ,ఆలయ సిబ్బంది మురళీ పాల్గొన్నారు

# ఉదిరిపికొండలో అంగరంగ వైభవంగా ఊర దేవర

## -మార్మోగిన పెద్దమ్మ దేవత నామ స్మరణ

కూడేరు : కూడేరు మండల పరిధిలోని ఉదిరిపికొండలో పెద్దమ్మ దేవత ఊర దేవర కార్యక్రమాన్ని గ్రామస్తులు రెండు రోజులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మంగళవారం అర్ధరాత్రి దాటాక పెద్దమ్మ దేవతకు మంగళ వాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో బోనాలను తీసుకెళ్లారు . అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి దున్నపోతు బలి ఇచ్చారు . ఈ సందర్భంగా పెద్దమ్మ దేవత నామ స్మరణ మార్మోగింది గ్రామం సుభిక్షంగా ఉండేలా చూడు తల్లి అంటూ గ్రామస్తులు అమ్మవారిని వేడుకున్నారు.ఊర దేవర కార్యక్రమానికి గ్రామస్తులు బందు మిత్రులను ఆహ్వానించడంతో పెద్ద ఎత్తున తరలివచ్చారు .దీంతో బుధవారం గ్రామం జనసంద్రమైంది. ప్రజలతో కిటకిటలాడింది .వచ్చిన అతిథులకు గ్రామస్తులు విందు ఏర్పాటు చేసి వారితో సంతోషంగా గడిపారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం నర్సంపేట దొంతి మాధవరెడ్డి

ఎమ్మెల్యే ప్రసంగానికి అడుగడుగునా అడ్డుపడిన ప్రతిపక్షం

బిరుణమాఫీ కానీ రైతుల నిరసన

జాబితాలో లేని అర్హులు.ఆందోళన పడుతున్న గ్రామ ప్రజలుబి

గ్రామంలో నాలుగు సంవత్సరాలలో 500 ఇండ్లు నిర్మిస్తాం

నల్లబెల్లి గ్రామంలో ఎన్నడూ జరగని విధంగా పోలీస్ బలగాలతో

గ్రామ సభ నిర్వహించడం గ్రామ ప్రజల ఆశ్చర్యానికి గురయ్యారు

శాంతి భద్రతలకు భంగం కలగకుండా పోలీసుల యంత్రాంగం.

# భద్రతా బలగాలతో గ్రామసభ







వరంగల్ : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు నాలుగు పథకాలు అమలులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వేలలో భాగంగా నేడు నల్లబెల్లి మండలం నల్లబెల్లి గ్రామసభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. ప్రభుత్వం చేపట్టిన నాలుగు హామీల గురించి వివరించి లబ్ధిదారుల పేర్లు తెలపడం జరిగింది. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని గ్రామానికి 500ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం ఈనెల ఆఖరిలో 150 ఇండ్లు నిర్మాణానికి అమలు.అర్హులై ఉండి జాబితాలో పేరు లేని వారు కొత్తగా దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించామని అధికారులకు సూచించారు దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం ఉంటుందని వెల్లడించారు. దీనిపై అర్హులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అన్నారు. పదేళ్లు ఎదురుచూస్తున్న నిరుపేదలకు కొత్త రేషన్ కార్డుల మంజూరు సాగు చేసే ప్రతి రైతుకి రైతు భరోసా. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మొదటి ప్రాధాన్యత నిరుపేదలకు. భూమి లేకుండా కష్టపడి ఉపాధి హామీ పనికి వెళ్తున్న వారికి ఆత్మీయ భరోసా. ఇలాంటి మంచి పథకాలు ప్రవేశపెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు. సంక్షేమ పథకాలు తెలిపే క్రమంలో అడుగడుగునా ప్రతిపక్షం, విమర్శలతో కొంత సమయం గందరగోళం అయినా అర్హులైన వారి పేర్లు జాబితాలో లేకపోవడం ఆశ్చర్యమని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రతిపక్ష నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉన్నత స్థితికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

## మండల విద్యాశాఖ అధికారిని- 2, బి.లావణ్య ,





రణస్థలం : మండలంలోని పలుపఠశాలలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించి విద్యా వ్యవస్థ లో జరిగే మార్పులకనుగుణంగా విధులు నిర్వహణలో ఉపాధ్యాయులు మెళుకువలు తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా వుందని ఆమె అన్నారు. ఆమె తనిఖీలు నిర్వహించే పాఠశాలలలో విద్యార్థుల విద్యాప్రమాణాలు స్థాయిలు పర్శిలించారు అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి పాఠశాలలో భోజనం చేసే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.

# గ్రామం సుభిక్షంగా ఉండేలా చూడండి తల్లీ

## -ముద్దలాపురంలో ఘనంగా ఊరి దేవర

కూడేరు : కూడేరు మండల పరిధిలోని ముద్దలాపురంలో ముత్యాలమ్మ , పెద్దమ్మ దేవతల నామ స్మరణ బుధవారం మార్మోగింది. గ్రామస్తులు ముత్యాలమ్మ పెద్దమ్మ దేవతల ఊర దేవర కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు ఆయా దేవతలకు మంగళ వాయిద్యాలు నడమ బోనాలను తీసుకువెళ్లి సమర్పించారు.





గ్రామం సుభిక్షంగా ఉండేలా చూడండి తల్లి అంటూ అమ్మవార్లను గ్రామస్తులు వేడుకున్నారు. కూర దేవరకు బందు మిత్రులను ఆహ్వానించడంతో పెద్ద ఎత్తున తల్లి వచ్చారు దీంతో గ్రామం కిటకిటలాడిపోయింది. వచ్చిన అతిథులకు గ్రామస్తులు విందు ఏర్పాటు చేశారు.

# రోడ్లపై మోటర్ బైకులు - ట్రాఫిక్ కు అంతరాయం



వేంపల్లె : వేంపల్లెలోని పులివెందుల రోడ్డులో ఉన్న హెచ్ డిఎఫ్ బ్యాంకు సమీపంలో రోడ్డుపై మోటర్ బైకులు పెట్టడంతో ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుంది. పులివెందుల రోడ్డులో టి షాపులు ఉండడంతో ప్రజలు గంటల కొద్ది టి షాపుల్లో కూర్చొని రోడ్లపై వాహనాలు పెట్టడంతో అటు ఇటు వెళ్లే వాహనాలకు అడ్డంకిగా మారింది. కొన్ని సందర్భాల్లో అ ప్రాంతంలో వాహనాలపై వెళ్లే వారికి ప్రమాదాలు జరిగాయి. ఎక్కువగా పులివెందుల రోడ్డులో వేలాది వాహనాలు తిరుగుతుంటాయి. అలాగే పాఠశాల వాహనాలు కూడ తిరుగుతున్నాయి. అలాంటి రహదారిలో రోడ్డుపై వాహనాలు పెట్టడంతో తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఉదయం నుండి సాయంత్రం వరకు వాహనాలు రోడ్డుపైనే ఉంటాయి. పోలీసులు ఇప్పటికైనా ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేసేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# బీజేపీ కార్యకర్త మేడపెల్లి కిరణ్ పార్థివ దేహానికి నివాళ్లులు అర్పించిన రాణా ప్రతాప్ రెడ్డి

వరంగల్ : నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన బీజేపీ కార్యకర్త మేడపల్లి కిరణ్ కుమార్ ఈరోజు ఉదయం గుండెపోటుతో మృతి చెందిగా విషయం తెలిసి కిరణ్ పార్థివ దేహాన్ని సందర్శించి,పూల మాల వేసి,నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమ యాత్రలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మండల నాయకులు గ్రామ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఘనంగా అభయాంజనేయ స్వామి ఆరవ వార్షికోత్సవం



పులివెందుల : పులివెందుల టు కదిరి రోడ్డు మార్గాన కొలువైయున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆరవ వార్షికోత్సవం ఆలయ నిర్వాహకులు షరీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయాస్తమాన ఆలయంలో గణపతి పూజ నవగ్రహ పూజ కలిశారాధన అభయాంజనేయ స్వామికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిస్తూ అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉత్సవ విగ్రహం తో ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు షరీఫ్ మాట్లాడుతూ అభయ ఆంజనేయ స్వామి ఆరవ వార్షికోత్సవం భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, వాటిలో భాగంగా అన్నదాన కార్యక్రమ దాత బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బి.వి. ఎస్ ఆర్ సుబ్బారెడ్డి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్నదాన కార్యక్రమాలకు ముఖ్యదాతగా నిలిచి భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని వారి కుటుంబ సభ్యులకు అభయ ఆంజనేయ స్వామి సంపూర్ణ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సంప్రదించాలని భగవంతుని వేడుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద తీర్థ కార్యక్రమాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన సప్తహాం



పులివెందుల : పులివెందుల పట్టణ పరిధిలోని గీతా మందిరంలో ఈ నెల 16 నుంచి నిర్వహించిన ఏడు రోజుల ఘట్టాలతో నిర్వహించి బుధవారం భాగవత సప్తాహం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత హెడ్మాస్టర్ సివి రాఘవరెడ్డి చే ఉష పరిణయం పై ప్రవచన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగవత పండితులు భక్తులు పాల్గొన్నారు




# నాక్ లో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా దర్జీ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం.





పులివెందుల : నేషనల్ అకాడెమి ఆఫ్ కన్స్ట్రక్షన్, ఆంధ్రప్రదేశ్ వారు పులివెందుల లోని నాక్ ట్రైనింగ్ సెంటర్ నందు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ఆధ్వర్యం లో కొత్తగా దర్జీ శిక్షణా కార్యక్రమం ప్రారంభించబడింది. ఈ శిక్షణకు 25మంది లబ్ధి దారులు హాజరవుతున్నారు. శిక్షణ అనంతరం వీరికి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ధ్రువీకరణ పత్రం మరియు ఉపకారవేతనం తోపాటు టూల్ కిట్ అందించబడుతుంది. నాక్ నందు ప్రధాన మంత్రి విశ్వ కర్మ యోజన ద్వారా ధోబీ చాకలి కార్పెంటర్(చెక్కపని), తాపీ మేస్త్రి మరియు బార్బర్(మంగలి) లబ్ధి దారులకు కూడా శిక్షణ ఇవ్వటం జరుగుతుంది. ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన కార్యక్రమానికి దరఖాస్తు చేసుకొని ధ్రువప్రతం కలిగిన వారు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించు కావాలని తెలిచేస్తున్నాం. అంతే కాకుండా ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరు అయిన వారికి మధ్యాహ్న భోజన వసతి కూడా కల్పించటం జరుగుతుంది. కావున పులివెందుల పట్టణ మరియు పరిసర ప్రాంతాలవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాము. మరిన్ని వివరాలకు పులివెందుల లోని నాక్ శిక్షణా కేంద్రాన్ని సంప్రదించగలరు.




# వైసీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మదీనా దస్తగిరి కి ఘన సన్మానం



పులివెందుల : పులివెందులలోని మదిన దస్తగిరి నివాసంలో వైసిపి రాష్ట్ర నూర్‌బాషా అధ్యక్షులు రసూల్ ఆధ్వర్యంలో జిల్లా వైసీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా నియమితులైన మదీనా దస్తగిరి కి పూల మాలలు వేసి శాలువా కప్పి సన్మానించారు..మదీనా దస్తగిరి మాట్లాడుతూ నాపై నమ్మకంతో భాద్యతలు ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి కి శెట్టిపల్లె రఘురామ్ రెడ్డి కి మరియు జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుకుంటూ గత కాలంలో పార్టీ కోసం పార్టీ బలోపేతం కోసం చేసిన కృషి కంటే ఇప్పుడు ఎక్కువ ఉత్సాహంతో పార్టీ బలోపేతం కోసం పార్టీ విజయం కోసమే సర్వసత్తుల పని చేస్తానని పార్టీ అధిష్టాన ఆదేశాల మేరకు ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొ ని ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి కార్యకరి కార్యకర్తలతో మమేకమై మా నాయకులతో కల్పించి వారి సమస్యలకు పరిష్కారం చూపిస్తూ. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ అలాగే జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రి చేసేంతవరకు నా శాయశక్తులా కృషి చేస్తానని మాట ఇస్తున్నాను.. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లా జమ్మలమడుగు నూర్ భాషా సంఘం వైస్ ప్రెసిడెంట్ బెల్లంకొండ దస్తగిరి సురేంద్ర నీకేంది పదవి పదవి కాకపోయినా రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు సురేంద్రా మరియు వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..



# అమిత్ షాను మంత్రివర్గం నుండి తొలగించాలి

## తొలగించేంతవరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాడుతాం

కడప : కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి అధ్వర్యంలో కోటిరెడ్డి సర్కిల్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలిలో పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధృవకుమార్‌రెడ్డి, పులివెందుల మండలాధ్యక్షులు తుమ్మలూరు అనిల్‌కుమార్‌రెడ్డి ,పులివెందుల నియోజకవర్గ తధితర నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డి పిలుపు మేరకు, జైబాపు,జైభీమ్,



జైసంవిధాన్ కార్యక్రమంలో భాగంగా, కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కడప నగరం లో నిర్వహించిన ర్యాలిలో పాలగొన్న జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి గారు , పులివెందుల నియోజకవర్గ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువ కుమార్‌రెడ్డి,జిల్లాలోని అన్నీ నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ లు, పులివెందుల మండలాధ్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, రాజ్యాంగం పై దాడులు, జాతీయ నాయకులకు అవమానపరిచే విధంగా మాట్లాడుతున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, రాజ్యాంగం యొక్క స్ఫూర్తిని ప్రతి పౌరునికి తెలియాలని ఉద్దేశంతో ఈ కరపత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముందుకు తీసుకెళ్తామని, అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించేంతవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల కాంగ్రెస్ పార్టీ నాయకులు తూపల్లి రాజారెడ్డి,సాయి, వినయ్ కుమార్, ప్రసాద్, షణ్ముక్, ప్రమోద్, బాబు, కుమార్, మోహన్ తధితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఉద్యోగుల ఆరోగ్యవంతమైన జీవితం సంస్థాగత విజయానికి కీలకం:

### డాక్టర్ జి. దుర్గా ప్రసాద్






వేముల : వేముల మండలం యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ యొక్క తుమ్మలపల్లె యూనిట్ సంస్థాగత విజయానికి ఉద్యోగుల ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ "ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి చిట్కాలు" అనే అంశంపై సాంకేతిక ప్రసంగాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురంలోని కిమ్స్ సవేరా సీనియర్ వైద్యాధికారి డాక్టర్ జి.దుర్గాప్రసాద్ హాజరయ్యారు. ప్రఖ్యాత కన్సల్టెంట్ యూరాలజిస్ట్ మరియు మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్స నిపుణుడు, డా. ప్రసాద్ అనంతపురంలో అధునాతన వైద్య విధానాలకు చేసిన కృషికి ప్రసిద్ధి చెందారు. బంగారు పతక విజేత మరియు ప్రాంతం యొక్క మొదటి ప్రభుత్వ వైద్య కళాశాల పూర్వ విద్యార్థి, అతని పని అతనికి విస్తృతమైన ప్రశంసలను సంపాదించింది. తన ప్రసంగంలో, డాక్టర్ ప్రసాద్ కార్యాలయంలో సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడానికి అనేక కీలక అంశాలను ప్రస్తావించారు. క్రమం తప్పకుండా వ్యాయామం, యోగా మరియు సమతుల్య అలవాట్ల యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు, ఈ అభ్యాసాలు వ్యక్తిగత శ్రేయస్సు మరియు వృత్తిపరమైన ఉత్పాదకత రెండింటికీ ఎలా దోహదపడతాయో హైలైట్ చేశారు. 70వ డిఎఇ ప్లాటినం జూబ్లీ వేడుకల్లో భాగంగా విపిన్ కుమార్ శర్మ పరిచయ ప్రసంగంతో కార్యక్రమం ప్రారంభమైంది. డాక్టర్ హరిదీప్ డాక్టర్ దుర్గా ప్రసాద్ ప్రొఫైల్‌ను సమర్పించారు, దాని తర్వాత చీఫ్ మేనేజర్ (ఈ/పి/ఏ) సోంజోయ్ ఛటర్జీ నుండి బొకేట్‌ను అందించారు. శ్రీ సుమన్ సర్కార్, జనరల్ మేనేజర్ (మిల్లు), మరియు శ్రీ కిషోర్ భగత్,డి జి ఎం (మైన్)/ హెచ్ ఓ డి సహా సీనియర్ అధికారులు, ఉద్యోగుల కోసం ఆరోగ్య స్పృహతో కూడిన కార్యక్రమాల ప్రాముఖ్యతను ప్రతిధ్వనించారు. డా. దుర్గా ప్రసాద్‌ను యుసిఐఎల్ సీనియర్ అధికారులు డిఎఇ ప్లాటినం జూబ్లీ మెమెంటో మరియు శాలువాతో సత్కరించారు. డా.హిమబిందు ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది. ప్రముఖులు పి. శ్రీహర్ష, అమ్జద్ అలీ, విజయ్ కుమార్, ఎల్. రాజేష్, టిసిఎస్ రెడ్డి, గోపీనాథ్ దాస్, జైసింహా రెడ్డి, ఎన్వి రెడ్డి, గణేష్ శంకర్, వాసుదేవ్ రెడ్డి, అభిజ్ఞాన్, సురేష్, చంద్రకళ, వై. అశ్విని, విలియం క్యారీ, మెత్యానంద్, నాగేంద్ర, అశోక్ రెడ్డి, రాఘవేంద్ర, శ్రీధర్ రెడ్డి, రామ్ ప్రసాద్. ఆరోగ్యం మరియు శ్రేయస్సు యొక్క సంస్కృతిని పెంపొందించడానికి, ఉద్యోగుల సంక్షేమానికి ఒక ప్రమాణాన్ని ఏర్పరచడానికి సంస్థ యొక్క నిబద్ధతను ఈ చొరవ నొక్కి చెప్పింది.

## ఆలూరు పట్టణంలో మెగా జాబ్ మేళా

### బహుజన టైమ్స్ స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా



పులివెందుల: పులివెందులలోని ఎస్పీఎఫ్ కార్యాలయంలో స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ గారు మాట్లాడుతూ ఫిబ్రవరి 20వ తారీఖున ఆలూరు పట్టణంలోని ఇబ్రహీం ఫంక్షన్ హాల్ ఎల్లార్తి రోడ్డు నందు మెగా జాబ్ మేళా నిర్వహించబడును ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుండి దాదాపు 60 పైచిలుకు కంపెనీలు పాల్గొంటున్నాయి పదవ తరగతి ఇంటర్మీడియట్ డిగ్రీ పీజీ ఐటిఐ డిప్లమో బీటెక్ అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందగలరని బహుజన టైమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ దుర్గా ప్రసాద్ గారు స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ గారు తెలియజేశారు మరికొన్ని వివరాల కొరకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించండి 9966929835,8074404985,9581272375,9959911147

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిల ప్రతిభ




పులివెందుల : పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థినిలు నందిని, జోష్న మైసూర్ లో 16 నుంచి 22 వరకు జరిగిన నేషనల్ ఇంటిగ్రేటెడ్ క్యాంపులో పాల్గొన్నారు. వీరు డ్రాయింగ్, గేమ్స్, కల్చరల్ యాక్టివిటీస్ లో పాల్గొన్నారు. నృత్యము మరియు ఇతర ప్రదర్శనలో ప్రతిభ కనపరచినందుకు మెమెంటో లను బహుకరించారు. వీరిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.బి. శ్రీనివాసులు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ డాక్టర్.యు.శ్రీనిత, శ్రీనివాసులు రెడ్డి అభినందించారు.ఈ క్యాంపులో వివిధ రాష్ట్రాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని వారి జీవన విధానాలను, సంస్కృతులను పరస్పరము తెలుసుకొనుట ద్వారా భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉందని తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎల్.సుధీర,డాక్టర్.సి.బాల నారాయణ మరియు ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బదిలీలకు గరిష్టంగా 5 సం. సర్వీసు వుండేలా మార్గదర్శకాలు రూపొందించాలి....

### వై ఎస్ ఆర్ టీ ఏఫ్ రాష్ట్ర నాయకులు గంగాధర్ రెడ్డి...



తనకల్లు : గరిష్ట పరిమితి 5 సంవత్సరాలు ఉపాధ్యాయుల బదిలీలలో గరిష్టంగా ఐదేళ్ల సర్వీసు వుండేలా మార్గదర్శకాలు రూపొందించాలని వై ఎస్ ఆర్ టీ ఏఫ్ రాష్ట్ర నాయకులు గంగాధర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి లోకేష్ కు లేఖ రాసినట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయులకు 5 సంవత్సరాలు తప్పనిసరి బదిలీలు ఉన్నట్లుగానే ఉపాధ్యాయులకు కూడా 5 సంవత్సరాలు ఉండేలా చర్యలు తీసుకొని, రాబోయే జీ.ఓ లో మార్పులు చేసి ఎక్కువమందికి, మరింత ఎక్కువ ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకోగలరని కోరారు.

## కదిరి ఏ బి సి డబ్ల్యూ ఓ బాలాజీ పై.మరియు నల్లచెరువు హాస్టల్ వార్డెన్. లక్ష్మి నారాయణ పై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలి - అఖిల పక్ష విద్యార్థి సంఘాలు



నల్లచెరువు మండలం : శ్రీ సత్య సాయి జిల్లా కదిరి డివిజన్ పరిధిలోని బీసీ హాస్టల్లో జరుగుతున్నటువంటి అవినీతిపై విచారణకు ఆదేశించాలని కోరుకుంటూ ఎక్కడ లేని విధంగా కదిరి హాస్టల్లో ప్రభుత్వం నిర్ణయించిన మెనూ కాకుండా ఆదాయానికి కక్కుర్తి పడి వార్డెన్లు నిర్ణయించిన నాసిరకమైనటువంటి భోజనం పెడుతూ విద్యార్థులకు కడుపు కొడుతున్న స్థానిక డివిజన్ అధికారి విచారణ పేరుతో వార్డెన్లకు చుక్కలు చూపిస్తూ డబ్బులు నెలకి 2 వేలు చొప్పున విచారణ పేరుతో వసూలు చేస్తున్నాడనీ అదేవిధంగా ఎదురు తిరిగిన వర్కర్లను వార్డెన్ లను క్రింద స్థాయి ఉద్యోగులను కులం పేరుతో విపరీతంగా తిట్టడం వంటి సంఘటనలు చాలా చోటు చేసుకొనాయ్ కానీ ఇతని పై ఇంత వరకు చర్యలు తీసుకోలేదు కానీ ఇతగాడి కి జీతం మూరెడు ఐతే అవినీతి అనకొండ బారడు అన్నట్టు ఉన్నదిఇన్ని ఆస్తులు బ్యాంక్ బ్యాలెన్స్ లు బినామీ ఆస్తులు పై విచారణ చేయాలి అదే విధంగా వార్డెన్ లకు బిల్లు లు పడుతూనే ఇతని 5% కమీషన్ ఇతనికి ఇవ్వక పోతే ఇతనీ ఉగ్ర రూపం ఎక్కడ చూడాల్సి వస్తోందో అని భయపడుతూ ఉద్యోగాలు చేయాల్సి వస్తుందో అని భయపడి వార్డెన్ లు బతుకు తున్నారు. కొంత మంది వార్డెన్ లను బినామీలు గా పెట్టుకొని ఎక్కడ ఏ డివిజన్ లో లేని గొడవలు కదిరి డివిజన్ లో వార్డెన్ ల మధ్య సృష్టించి ఏ బి సి డబ్ల్యు ఓ పబ్బం గడుపుకుటు వివాదాలకు కేరప్ అడ్రస్ ఐనా నల్లచేరువు హాస్టల్ వార్డెన్ ఐనా లక్ష్మి నారాయణ నీ కాపాడుతూ కొన్ని విద్యార్థి సంఘాల ను పెంచి పోషించి వచిన్నట్టు మాట్లాడుతూ తిటించడం రోజు గొడవలు చేసి డిపార్ట్మెంట్ పరువు తో పాటు కదిరి డివిజన్ యెక్క పరువు ను బజారుకు ఈడుస్తూ జిల్లా కలెక్టర్ ని సైతం తిటిస్తూనాడు అంటే ఇతని బరి తెగింపు ఏ స్థాయి లో ఉందో ఆలోచించుకోవాలి నకిలీ దృవీకరణ పత్రాలు ను సృష్టించి ఒక అటెండర్ గా ఒక వార్డెన్ గా వచ్చిన వీరికి కోట్లు ఆస్తులు ఎక్కడ నుంచి వచ్చాయి అని అక్రమ సంపాదన ద్వారా విద్యార్థుల కడుపు కొడుతూ సంపాదించిన డబ్బులు అని ఇప్పటికైనా ఇతని పైన విచారణ చేసి చర్యలు తీసుకొని కదిరి డివిజన్ బిసి హాస్టల్ విద్యార్థులను కాపాడి ప్రభుత్వం నిర్ణయించిన మంచి భోజనం పెట్టాలి అని కోరుకుంటూ చర్యలు తీసుకొని పక్షం లో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని తెలియజేస్తూ ఈ కార్యక్రమం లో విద్యార్థి సంఘాల నాయకులు.రాంప్రసాద్ (జీవిహెచ్ పి ఎస్) మహేంద్ర .నరసింహ (ఎస్ ఎఫ్).ఉపేంద్ర.(ఎన్ఎస్ఈవై). వాసుదేవ్ (ఏబీవీపీ) రాఘవేంద్ర.చంద్ర గారు మరియు తదితర విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబు కృషితోనే విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



,పెనుకొండ : సీఎం చంద్రబాబు కృషితోనే విశాఖ స్టీల్ ప్లాంట్ కు ఆర్థిక భరోసా లభించిందని, ఆయన ఢిల్లీ పర్యటనల వల్లే రూ.11,440 కోట్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక వీడియో ప్రకటన విడుదల చేశారు. ఉత్తరాంధ్రకే కాదు యావత్తు ఆంధ్ర రాష్ట్రానికే విశాఖ స్టీల్ ప్లాంట్ మణిహారన్నారు. విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అంటూ ఆనాటి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు పోరాటాలు చేశారని, మరెందరో ప్రాణాలు సైతం ధారబోసి విశాఖ ఉక్కు పరిశ్రమను సాధించుకున్నారని గుర్తు చేశారు. అటువంటి ఉక్కు పరిశ్రమ తీవ్ర నష్టాల భారినపడిన నేపథ్యంలో ఎన్డీయే డబుల్ ఇంజన్ సర్కార్ అండగా నిలిచిందని తెలిపారు. విశాఖ ఉక్కు పరిశ్రమను నష్టాల నుంచి గట్టెక్కించడానికి సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కృషి చేశారన్నారు. ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ.కేంద్ర ప్రభుత్వం ఏపీకి గుడ్ న్యూస్ చెబుతూనే వచ్చిందని, ఇదే క్రమంలో తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన విశాఖ ఉక్కు పరిశ్రమకు 11,440 కోట్లు కేటాయించిందని తెలిపారు. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయిందని మంత్రి సవిత ఆరోపించారు. ఎన్డీయే డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్రతో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపైనా దృష్టి సారించిందన్నారు. ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కాంటే రూ.18 వేల కోట్లు అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ భరత్ కోరిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. విన్నవించిన కొద్ది రోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, బ్యాంకుల అప్పులకు రూ.1,150 కోట్లు.ఇలా రెండు విడతల్లో 1,650 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఆర్థిక సంక్షోభం నుంచి ఆదుకోడానికి సీఎం చంద్రబాబు కృషి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు 11,440 కోట్లు ప్రకటించడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడికి ధన్యవాదాలు తెలిపారు.

### అప్పుడు...ఇప్పుడు ఆదుకున్నది చంద్రబాబే...

ఇప్పుడే కాదు... గతంలోనూ విశాఖ ఉక్కు పరిశ్రమ కష్టాల్లో ఉంటే సీఎం చంద్రబాబు...అప్పటి కేంద్ర ప్రభుత్వాలతో మాట్లాడి నిధులు రప్పించారని మంత్రి సవిత తెలిపారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి రికార్డు స్థాయిలో లాభాలు వచ్చేలా టీడీపీ ప్రభుత్వం కృషి చేసిందని 2002లో అప్పటి కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా పేర్కొన్న విషయాన్ని వెల్లడించారు. అప్పుడు నష్టాల్లో ఉన్నప్పుడు. ఇప్పుడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు విశాఖ ఉక్కు పరిశ్రమను గట్టెక్కించింది సీఎం చంద్రబాబేనని తెలిపారు.

### స్వలాభం కోసం ఢిల్లీ చుట్టూ జగన్ ప్రదక్షిణలు

అయిదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు తనపై ఉన్న కేసుల నుంచి బయటపడడానికి, స్వలాభం కోసం ఢిల్లీ చుట్టూ జగన్ రెడ్డి ప్రదక్షిణలు చేశారని మంత్రి సవిత మండిపడ్డారు. ఏ రోజూ రాష్ట్ర సమస్యల పరిష్కారానికి గాని, విశాఖ ఉక్కు పరిశ్రమను ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి గాని ఆయన కేంద్రాన్ని కోరలేదన్నారు. ఈ నిజాలను దాచేసి, తప్పుడు కూతలతో వైసీపీ ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలు పట్టించుకునే పరిస్థితుల్లో లేరన్నారు. తమ నాయకుడు చంద్రబాబు మాట మీద నిలబడే వ్యక్తి అని, మాయమాటలు, గాలి మాటలు చెప్పడం తమకు రాదని, అవి వైసీపీ నేతలకే సొంతమని మంత్రి సవిత విరుచుకుపడ్డారు. కేవలం ఏడు నెలల కాలంలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ రేయింబవళ్లు కృషి చేసి రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. ప్రస్తుతం దావోస్ లో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ రాష్ట్రానికి మరిన్ని పరిశ్రమలు తీసుకురాడానికి కృషి చేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు.

## సమాచార హక్కు చట్టం(2005) నల్లబెల్లి మండల అధ్యక్షుడు కొమ్మురాజు



: సమాచార హక్కు చట్టం 2005 మండల అధ్యక్షుడుగా కొమ్ము రాజు ను నియమిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్,రాష్ట్ర ఆర్గనైజర్ చిట్టబోయిన విద్యాసాగర్ ఆదేశానుసారం. నర్సంపేట డివిజన్ ఉపాధ్యక్షులు రొట్టె సురేష్ మాట్లాడుతూ సహచట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం పొందవచ్చు. అని ప్రభుత్వ పథకాల నిధులు వివరాలు ఖర్చుల వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత జవాబుదారితనం సాధ్యమవుతుందన్నారు అనంతరం కొమ్ము రాజు కు నియామిక పత్రం అందజేయడం జరిగింది. అనంతరం కొమ్ము రాజు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పిస్తా నని నాపై నమ్మకం వుంచి మా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీ కి నర్సంపేట్ డివిజన్ ఉపాధ్యక్షులు రొట్టె సురేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలి

### - అన్ని సంపదలోకెల్లా విద్యా సంపద గొప్పది
### - ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి



వేంపల్లె : విద్యాలయాలు విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించినప్పుడే ఆ విద్యకు సార్థకత ఉంటుందని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. స్థానిక శ్రీ వివేకానంద ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో తులసిరెడ్డి, రామకృష్ణ మఠం ఉపాధ్యక్షుడు సన్నివాసానంద స్వామి, ఎస్ఐ తిరుపాల్ నాయక్ పాల్గొన్నారు. తులసిరెడ్డి మాట్లాడుతూ అన్ని సంపదలోకెల్లా విద్యా సంపద గొప్పదని, నైతిక విలువలు లేని విద్య సమాజానికి ప్రమాదకరమని తెలిపారు. నైతిక విలువ లేని విద్య సప్త మహాపాతకమన్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి పాఠశాలను ప్రారంభించారన్నారు. పిల్లలకు బాల్యం నుంచే సేవగుణం కలిగే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సాహించాలని స్వామి సన్నివాసానంద ఉద్భవించారు. అలాగే చిన్నప్పటి నుండి అబద్ధాలు చెప్పకుండా నిజాలు చెప్పే అలవాటును పిల్లలకు నేర్పాలని ఎస్ఐ తిరుపాల్ నాయక్ వెల్లడించారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన విధ్యార్థులకు కరస్పాండ్ రామాంజనేయరెడ్డి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రోడ్ల నిర్మాణంలో ఎక్కడ ఆలసత్వానికి తావు లేకుండా, నాణ్యతలో రాజీ పడకుండా రోడ్లు నిర్మించండి .

### గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆనందం వ్యక్తం చేస్తున్న ప్రజలు.
### సిసి రోడ్ల నిర్మాణం జరుగుతున్న పనులను పరిశీలించిన మంత్రి సవితమ్మ







రొద్దం : రొద్దం : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాలలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని మంత్రి సవితమ్మ తెలిపారు శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం శ్యాపురం గ్రామం వద్ద గోపాల స్వామి గుడికి వెళ్లే రహదారిలో నిర్మిస్తున్న సిసి రోడ్లను పరిశీలించిన మంత్రి సవిత అనంతరం కంబాల పల్లి గ్రామంలో 80 లక్షల తో నిర్మిస్తున్న సీసీ రోడ్డు మరియు శ్మశానానికి వెళ్లే రహదారిలో కల్వర్టు నిర్మాణ పనులని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన మంత్రి సవితమ్మ.గ్రామంలో రోడ్డు, కల్వర్టు సమస్యలను పరిష్కరించినందుకు మంత్రి సవితమ్మ కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఏ గ్రామంలో కూడా అభివృద్ధి అన్నది కనిపించలేదన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకనే గ్రామాలకు మహార్దశ వచ్చిందని రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొస్తామని మంత్రి తెలిపారు. పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ లేదని నాణ్యతమైన నిర్మాణం జరగాలని కాంట్రాక్టర్లకు తెలియజేసిన మంత్రి సవిత ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతా మాసత్సవాలు




తనకల్లు : రహదారి భద్రతా అవగాహన కార్యక్రమం లో భాగంగా ఈ రోజు తనకల్లు లో రవాణా మరియు పోలీస్ వారి ఆధ్వర్యంలో వాహన డ్రైవర్స్, యజమానులు మరియు ప్రజలకు రహదారి భద్రత పైన అవగాహన కల్పంచడమైనది. తనకల్లు గోపి మాట్లాడుతూ వయస్సు నిండని పిల్లలతో వాహనాలు నడిపకంచరాదు. తలిదండ్రులు బాధ్యత గా ప్రవర్తిస్తే బాగుంటుంది అన్నారు. వరప్రసాద్ మాట్లాడుతూ 18 సంవత్సరము లు నిండినవారు మాత్రమే లైసెన్స్ తీసుకో దానికి అర్హులు అన్నారు అలాగే మోటార్ సైకిల్ నడిపే వారు విధిగా హెల్మట్ ధరించాలన్నారు. స్పీడ్ గా వాహనాన్ని నడపరాదు అలాగే వాహనం పైన సరైన అవగాహన లేకుండా నడిపి ప్రమాదాలను కొని తెచ్చుకోరాదన్నారు. ఆటో లలో పరిమితి కి మించి ప్రయాణీకులను తీసుకు వెళ్ళరాదన్నారు. రహదారి సూచనలు పాటించా లని ప్రమాదలు నీవరించాలని పిలుపునిచ్చారు. సుమారు 150 మంది డ్రైవర్స్, వాహనం యాజమాన్యం మరియు ప్రజలు పాల్గొన్నారు.అందరికి కరపత్రం పంపిణి చేశారు.




## ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసాగా ఉన్నారు

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి
### 5మందికి 4లక్షల 2300 రూపాయల చెక్కుల పంపిణీ
### ఆరోగ్యశ్రీ వర్తించని వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందుతోంది



అనంతపురం అర్బన్, : ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసాగా నిలుస్తున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని 5మందికి 4లక్షల 2300 రూపాయల చెక్కుల పంపిణీ చేశారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వీరికి చెక్కులు అందజేశారు. రంగస్వామి నగర్ కు చెందిన కట్టుబడి అల్లిపీరా 99వేల 94రూపాయలు, మున్నానగర్ కు చెందిన జఫ్ఫార్ బాషాకు 30వేలు, సుభాష్ రోడ్డుకు చెందిన రుద్రవరం శేషమ్మకు లక్షా 9వేల 253రూపాయలు, నీరుగంటి వీధికి చెందిన రాయుడు 62వేల 38రూపాయలు, 6వ రోడ్డుకు చెందిన వడ్డే పవన్ కుమార్ కు లక్షా వెయ్యి 977రూపాయలు చొప్పున సీఎంఆర్ఎఫ్ కింద అందింది. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యే దగ్గుపాటికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తోందన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించని వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నారని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనంతపురం విషయంలో ఎప్పుడు సాయం అడిగినా కాదనకుండా స్పందిస్తున్నారని.. ఆయనకు నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేకంగా ధన్యవాదాలు చెబుతున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సైపుద్దిన్, టిడిపి నాయకుడు గోపాల్ గౌడ్, రాయలసీమ బలిజ సంఘం యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ములకలేడులో గ్రామ జాతరకు హాజరైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు



అనంతపురం జిల్లా, : కళ్యాణదుర్గం నియోజకవర్గం, శెట్టూరు మండలం, ములకలేడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సీపీ కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు గ్రామ జాతరకు హాజరై పార్టీ కుటుంబ సభ్యులు ఇచ్చిన విందు కార్యక్రమంలో పాల్గొన్న కళ్యాణదుర్గం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య, కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాదినేని ఉమామహేశ్వర నాయుడు, మరియు నాయకులు కార్యకర్తల పాల్గొన్నారు.

## ఈనెల 20 నుంచి 31వ తేదీ వరకు పశు ఆరోగ్య శిబిరాలు.

### పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి..

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్




పుట్టపర్తి, : జిల్లా వ్యాప్తంగా ఈనెల 20వ తేదీ నుండి 31 వ తేదీ వరకు నిర్వహించే పశు ఆరోగ్య శిభిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు పశు సంవర్ధకశాఖ ఆద్వర్యంలో నిర్వహించే పశు ఆరోగ్య శిబిరాలకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుతవం పశుపోషకులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ తగినన్ని నిధులు కేటాయిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునిస్తుందన్నారు. ఈ క్రమంలో పశువుల ఆరోగ్యానికి ఉత్పాధకను పెంచడానికి, వ్యాధులను నియంత్రించడానికి, పశుపోషణ ఖర్చు తగ్గించడానికి అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. పశు ఆరోగ్య శిబిరాల నిర్వహణకు జరిగిందన్నార 32 మండలాల్లో మండలానికి రెండు టీములు చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక్కొక్క టీములో ఒక పశు వైద్యుడు, ఒక పారా వెటరినరీ సిబ్బంది, పశువైద్య సహాయకులు ఇంకా గోపాలామిత్రులు వుంటారన్నారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ జెడి శుభ దాస్ మాట్లాడుతూ ఈ పశు ఆరోగ్య శిభిరాల్లో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు త్రాగించడం, అదేవిదంగా లేగదూడలకు, పాడి పశువులకు కూడా నట్టల నివారణ మందులు త్రాగించడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా అనారోగ్యంగా వున్న పశువులకు చికిత్స చేస్తాము, గర్భకోశ వ్యాధులకు, ఎదకురాని పశువులకు, తిరగపొర్లు పశువులకు పరీక్ష చేసి చికిత్స అందజేస్తున్నామన్నారు. ఈ క్యాంపుల గురించి రైతుల్లో అవగాహన కలిగించడానికి పోస్టర్లు, కరపత్రాలు ఏర్పాటు చేయడమైనదన్నారు. కాబట్టి జిల్లాలో గల రైతు సోదరులందరు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఉపయోగించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పెనుకొండ ఇస్తిమా ఏర్పాట్లును పరిశీలించిన మంత్రి సవిత .



పెనుగొండ : పెనుకొండ : ఫిబ్రవరి నెలలో 5,6 తేదీ లలో సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణ కేంద్రంలో జరిగే ఇస్తిమా ఏర్పాట్లను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ పట్టణ మైనారిటీ నాయకులుతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రెండు రోజుల పాటు పెనుకొండ లో అత్యంత పవిత్రంగా, భక్తి శ్రద్ధలతో జరిగే ఇస్తిమా కార్యక్రమానికి దాదాపు వేలాది మంది రానున్నారన్నారు. దైవభక్తి, క్రమశిక్షణ, శ్రమతో ఏర్పాట్లు చేయడంతో పాటు ఆరోగ్య శిబిరాలు, ఎక్కడా ఎటువంటి లోటు పాట్లు, కొరత లేకుండా సమన్వయంతో కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని .ప్రపంచ మానవాళికి శాంతి కలగాలని,ఇస్తిమాలో పాల్గొనే ప్రతి ఒక్కరికీ అల్లా దేవుడి కరుణా కటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధికారులు కుటుంబాలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రిలో ఐయూఐ సేవలు

## అనంతపురం నగరంలో ఘనంగా ప్రారంభమైన డాకు మహారాజ్ విజయోత్సవ సంబరాలు

### విజయోత్సవ వేడుకకు హాజరైన మంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యేలు




అనంతపురం : పెద్ద ఎత్తున హాజరైన నందమూరి అభిమానులు డైరక్టర్ బాబి ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కి ప్రత్యేకంగా పరిచయం చేసిన నందమూరి బాలకృష్ణ.

## అవసరమైన అన్ని ప్రాంతాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయండి.

### మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం, నగర పాలక సంస్థ, : నగరంలో అవసరమైన అన్ని ప్రాంతాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఎక్కడా చీకట్లు కనిపించకూడదని నగర మేయర్ మహమ్మద్ వసీం అధికారులను ఆదేశించారు. నూతనంగా కొనుగోలు చేసిన వీధి దీపాలు, పుష్ కార్ట్స్ లను మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య,కొగటం విజయ భాస్కర్ రెడ్డి,కమీషనర్ మల్లికార్జున రెడ్డి లతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ రూ.30 లక్షల వ్యయంతో 682 వీధిలైట్లు,రూ.10 లక్షలు వెచ్చించి 47 పుష్ కార్ట్స్ లను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. నగరంలోని అన్ని డివిజన్లలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు కోరిన ప్రాంతాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించామన్నారు.అదే విధంగా నగరంలో పారిశుద్ధ్య మెరుగుకు నూతనంగా 47 పుష్ కార్ట్స్ లను అందుబాటులోకి తీసుకు వచ్చామని,వీటి ఏర్పాటు ద్వారా ఇంటింటి చెత్త సేకరణ సులభతరమవుతుందని



పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తమ పాలకవర్గం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్,అభూసాలేహా,బాలాంజేనేయులు,శేఖర్ బాబు,ఈఈ షాకిర్ హుస్సేన్,డిఈ ద్రాక్షాయణి,ఏఈ సాయినాథ్‌బాబు,వైసీపీ నాయకులు దాదూ,రవీంద్ర రెడ్డి,రవి,కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

## దావోస్, జనవరి 22 : సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తో జెసి పవన్ రెడ్డి





## దావోస్ లో మాటామంతి

## బంగారం తాకట్టు పెట్టి లోన్ తీసుకోవాలా? లేటెస్ట్ వడ్డీ రేట్లు ఇవే.. ఏ బ్యాంకులో ఎంతంటే?

అత్యంత వేగంగా, తక్కువ వడ్డీకే వచ్చే రుణాలు విభాగంలో గోల్డ్ లోన్ ముందు వరుసలో ఉంటుంది. బ్యాంకులు గోల్డ్ లోన్ ఇచ్చేందుకు మొగ్గు చూపుతుంటాయి. బంగారం తనఖా పెడుతుండడంతో వేగంగా లోన్ ఇస్తాయి. అయితే మరి ఏ బ్యాంకులో వడ్డీ రేట్లు ఎంతెంత ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.బంగారం తాకట్టు పెట్టి లోన్ తీసుకోవడం అనేది మన దేశంలో ఒక సాధారణ విషయం. బంగారం రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాయి. పర్సనల్ లోన్, హోమ్ లోన్, వెహికల్ లోన్ వంటివి ఇచ్చేందుకు క్రెడిట్ స్కోర్, రుణ గ్రహీత తిరిగి చెల్లించే సామర్థ్యం పరిశీలిస్తాయి. కానీ, బంగారు రుణాలపై మాత్రం అవేవీ ఉండవు. గోల్డ్ లోన్ విషయంలో కొన్ని బ్యాంకులు నిమిషాల వ్యవధిలోనే అందిస్తుంటాయి. రుణాలన్నింటిలోనూ బంగారంపై లోన్ తీసుకోవడం చాలా సులభమని చెప్పాలి. అయితే, ఏ బ్యాంకులో తక్కువ వడ్డీ రేట్లు ఉన్నాయో చూసి తీసుకోవడం ద్వారా అదనపు భారాన్ని తగ్గించుకోవచ్చు.తమ ఆస్తులు విక్రయించకుండే అత్యవసరంగా లోన్ కావాలనుకునే వారికి బంగారం రుణాలు సరైన ఎంపికగా చెప్పవచ్చు. గోల్డ్ లోన్స్ అనేవి సెక్యూర్డ్ లోన్స్. బంగారు నగలు, కాయిన్స్ బ్యాంక్ వద్ద తనఖా పెడతాం కాబట్టి ఈ రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకొస్తుంటాయి. స్వల్పకాలిక అవసరాల కోసం వీటిని తీసుకుంటుంటారు. లోన్ కాల వ్యవధి వరకు బ్యాంకుల వద్ద బంగారం తనఖా ఉంటుంది. లోన్ మొత్తం తిరిగి చెల్లించాక బంగారం ఇస్తారు. అప్పటి వరకు వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. అయితే అన్ని రకాల బంగారాన్ని తనఖా పెట్టుకోరని గుర్తుంచుకోవాలి. చాలా బ్యాంకులు బంగారు నగలనే తీసుకుంటాయి. 18 క్యారెట్లు, 22 క్యారెట్లు వంటి వాటి స్వచ్ఛతను బట్టి లోన్ ఇస్తుంటాయి.

**బంగారు రుణాల వడ్డీ రేట్లు ఏ బ్యాంకులో ఎంత**

కోటక్ మహీంద్రా బ్యాంకులో నెలకు 0.88 శాతం వడ్డీ రేటు ఉంది. ప్రాసెసింగ్ ఫీ 2 శాతం వరకు ఉంటుంది.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో వార్షిక వడ్డీ రేటు 8.40 శాతం నుంచి 9.50 శాతం మధ్య ఉంది.

యూకో బ్యాంక్ 8.50 శాతం వార్షిక వడ్డీ, రూ.250 నుంచి రూ.5000 వరకు ప్రాసెసింగ్ ఫీ ఉంటుంది.

ఇండియన్ బ్యాంకులో 8.80 శాతం నుంచి 9 శాతం వడ్డీ ఉంది.

ఫెడరల్ బ్యాంకులో 8.99 శాతం నుంచి వార్షిక వడ్డీ మొదలవుతుంది.

కెనరా బ్యాంకులో వడ్డీ రేట్లు 8.99 శాతం నుంచి ప్రారంభమవుతున్నాయి.

ఎస్‌బీఐ బ్యాంకులో 9 శాతం నుంచి వడ్డీ మొదలవుతుండగా 0.50 శాతం ఛార్జీలు ఉంటాయి.

బ్యాంక్ ఆఫ్ బరోడాలో 9.15 శాతం వడ్డీ ఉంది.

ఐసీఐసీఐ బ్యాంకులో 9.25 శాతం నుంచి 18 శాతంగా వడ్డీ ఉండగా 2 శాతం ప్రాసెసింగ్ ఫీ ఉంటుంది.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో 9.30 శాతం వడ్డీ ఉంది.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో 9.30 శాతం నుంచి 17.86 శాతం వరకు వడ్డీ ఉంది. 1 శాతం ప్రాసెసింగ్ ఫీజు

పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకులో 9.35 శాతం వడ్డీ ఉంది.

ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో 9.50 శాతం నుంచి 24 శాతం వరకు ఉంటుంది.

యూనియన్ బ్యాంకులో 9.95 శాతం వడ్డీ ఉంది.

ఇండస్ ఇండ్ బ్యాంకులో 10.35 శాతం నుంచి 17.05 శాతం వరకు ఉంటుంది.

బంధన్ బ్యాంకులో 10.50 శాతం నుంచి 19.45 శాతం వడ్డీ ఉంటుంది.

కరూర్ వైశ్యా బ్యాంకులో 10.65 శాతంగా ఉంది.

యాక్సిస్ బ్యాంకులో 17 శాతం వడ్డీ ఉంది.

ముత్తూట్ ఫైనాన్స్ సంస్థలో 22 శాతం వడ్డీ ఉంటుంది.

### ఇక అందుబాటులో సంతానసాఫల్య చికిత్సలు

### ఘనంగా ప్రారంభించిన డాక్టర్ నిర్మలా రాజారామ్

హైదరాబాద్, : హైదరాబాద్, జనవరి 22 నగరంలోని ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రితో సంతాన సాఫల్య చికిత్సలు ప్రారంభమయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ఆస్పత్రి ప్రాంగణంలో ఐయూఐ (ఇంట్రా యుటెరెన్ ఇన్‌సెమినేషన్) సేవలను దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీమతి నిర్మలా రాజారామ్ ప్రారంభించారు. పలు రకాల



కారణాల వల్ల ఇటీవలి కాలంలో చాలామందికి పిల్లలు పుట్టక ఇబ్బంది పడుతున్నారని, సహజమైన పద్ధతులలో పిల్లలు కలగనప్పుడు ఇలాంటి సంతాన సాఫల్య చికిత్సా పద్ధతులను ఆశ్రయించడం మంచిదని డాక్టర్ నిర్మలా రాజారామ్ సూచించారు. ఐయూఐ అనేది వాటిలో అత్యంత సురక్షితమైన పద్ధతని, ఈ సేవలను ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి ప్రారంభించడం ఎంతో ముదావహమని ఆమె అన్నారు. అందరికీ అందుబాటులో ఉండే ఈ ఆస్పత్రిలో ఈ తరహా సేవలు అందించడం వల్ల సంతానరాహిత్యం



అనే సమస్య చాలావరకు తగ్గుతుందని అన్నారు. ఈ ప్రాంతంలో ఐయూఐ సేవలను అత్యంత నాణ్యంగా అందించేందుకు వీరు ఏర్పాటుచేసిన ల్యాబ్, ఇక్కడి నిపుణులు ఉపయుక్తంగా ఉంటారని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి గైనకాలజీ విభాగాధిపతి, సీనియర్ కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ డాక్టర్ పి.తనూజ మాట్లాడుతూ, "ప్రస్తుత కాలంలో సుమారు 5-15% మందికి సహజంగా గర్భదారణ జరగడం లేదు. ముఖ్యంగా ఆలస్యంగా పెళ్లిళ్లు కావడం, జీవనశైలి సమస్యలు, మహిళల్లో పీసీఓడీ లాంటి ఇబ్బందులు ఇందుకు కారణం అవుతున్నాయి. గడిచిన పదేళ్లుగా ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రిలో సాధారణ ప్రసవాలు, సిజేరియన్లు, ఫైబ్రాయిడ్ల తొలగింపు, హిస్టరెక్టమీ లాంటి అన్ని రకాల సేవలను అందిస్తున్నాం. తాజాగా మా ఆస్పత్రిలో ఐయూఐ సేవలను కూడా ప్రారంభించాం. పురుషులు లేదా మహిళలు ఇద్దరిలో ఏ ఒక్కరికి సమస్య ఉన్నా వారికి సహజ పద్ధతిలో గర్భధారణ సాధ్యం కాదు. అలాంటప్పుడు ముందుగా పురుషుల నుంచి వీర్యం సేకరించి దాన్ని శుభ్రపరిచిన అనంతరం గర్భసంచిలో ప్రవేశపెడతాం. నాణ్యమైన వీర్యకణాలను అలా ప్రవేశపెట్టడం వల్ల గర్భధారణ సులభం అవుతుంది. గర్భాశయ ముఖద్వారం (సెర్విక్స్)లో సమస్య ఉన్నవారికి కూడా ఈ తరహా పద్ధతి వల్ల గర్భం ధరించడం సాధ్యమవుతుంది. మా వద్ద నిపుణులైన ఎంబ్రియాలజిస్టులు, అత్యాధునిక సదుపాయాలతో కూడిన ల్యాబ్ కూడా ఏర్పాటు చేయడంతో ఐయూఐ సేవలు అత్యంత నాణ్యతతో అందుతాయని చెప్పగలం. డాక్టర్ నిర్మలా రాజారామ్ కూడా మా ల్యాబ్‌ను సందర్శించి అభినందించారు. అందుకు



ఆమెకు ధన్యవాదాలు" అని తెలిపారు.







## జుకర్‌బర్గ్ చేతికి అరుదైన వాచ్: ధర అన్ని కోట్లా?

ప్రపంచ ధనవంతులలో ఒకరు, మెటా సీఈఓ 'మార్క్ జుకర్‌బర్గ్' ఇటీవల ఓ ఖరీదైన, అరుదైన వాచ్ కట్టుకుని కనిపించారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఈ వాచ్ గురించి నెటిజన్లు ఆరా తీస్తున్నారు.మార్క్ జుకర్‌బర్గ్ కట్టుకున్న వాచ్ గ్రూబెల్ ఫోర్సే 'హ్యాండ్ మేడ్ 1'. దీని ధర 9,00,000 డాలర్లు. అంటే భారతీయ కరెన్సీ ప్రకారం ఇది రూ. 7 కోట్ల కంటే ఎక్కువ. ఇది చూడటానికి చాలా ప్రత్యేకంగా కనిపిస్తుంది. ఈ వాచ్ ధర కోట్లలో ఉండటం వల్ల దీనిని కొనాగోలు చేసేవారి సంఖ్య తక్కువగా ఉంటుంది. అయితే ఈ వాచ్ కలిగిన కుబేరుల జాబితాలో జుకర్‌బర్గ్ ఒకరు.

**గ్రూబెల్ ఫోర్సే 'హ్యాండ్ మేడ్ 1' వాచ్**

'హ్యాండ్ మేడ్ 1' అనేది విలాసవంతమైన, ఖరీదైన వాచ్‌ల జాబితాలో ఒకటి. దీనిని ప్రఖ్యాత స్విస్ వాచ్‌మేకర్ గ్రూబెల్ ఫోర్సే ఎస్ఏ ఉత్పత్తి చేసింది. ఇవి చాలా అరుదైన వాచ్‌లు. ఎందుకంటే కంపెనీ కూడా వీటిని తక్కువ సంఖ్యలో (ఏడాదికి రెండు లేదా మూడు) మాత్రమే ఉత్పత్తి చేస్తుంది.మార్క్ జుకర్‌బర్గ్ ఖరీదైన వాచ్‌లు కట్టుకుని కనిపించడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ఈయన పటెక్ ఫిలిప్, ఎఫ్‌పీ జర్న్ వంటి బ్రాండ్ వాచ్‌లను కట్టుకుని కనిపించారు. కాగా ఇప్పుడు గ్రూబెల్ ఫోర్సే 'హ్యాండ్ మేడ్ 1' వాచ్‌తో కనిపించారు. ప్రస్తుతం ఫేస్‌బుక్ సీఈఓ ధరించిన వాచ్ మీద పలువురు తమదైన రీతిలో కామెంట్స్ చేస్తున్నారు.మార్క్ జుకర్‌బర్గ్ ఖరీదైన గడియారాన్ని కట్టుకోవడం వెనుక ఏమైనా ఆలోచన ఉందా? అని ఒకరు అన్నారు. ఫేస్‌బుక్ సత్యం, వాస్తవాలపై దృష్టి పెట్టాలని మరొకరు పేర్కొన్నారు. ఈ వాచ్ ఖరీదు చాలామంది ఇళ్ల ఖరీదు కంటే ఎక్కువ అని ఇంకొకరు అన్నారు. ఇలా నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపించారు.వాచ్‌ల మీద అమితాసక్తి కలిగిన మార్క్ జుకర్‌బర్గ్.. అనంత్ అంబానీ రాధికా మర్చంట్‌ల వివాహానికి హాజరైనప్పుడు కూడా వాచ్‌ల ప్రస్తావన వచ్చింది. జుకర్‌బర్గ్ భార్య ప్రిసిల్లా చాన్, అనంత్ ధరించిన విలాసవంతమైన గడియారాన్ని మెచ్చుకోవడానికి సంబంధించిన వీడియో కూడా నెట్టింట్లో వైరల్ అయింది.

**అనంత్ అంబానీ వాచ్**




ముకేశ్ అంబానీ తనయుడు.. అనంత్ అంబానీ ఇటీవల రూ. 22 కోట్ల విలువైన వాచ్ కట్టుకుని కనిపించారు. ఆ వాచ్ ది రిచర్డ్ మిల్లే RM 52-04 స్కల్ బ్లూ సఫైర్ అని తెలుస్తోంది. ప్రపంచంలోనే అత్యంత అరుదైన వాచీలలో ఇది ఒకటి. ఇలాంటివి ప్రపంచంలో కేవలం మూడు మాత్రమే ఉన్నాయని సమాచారం. ఈ వాచ్ రష్యా అధ్యక్షుడు 'వ్లాదిమిర్ పుతిన్' ప్రెస్ సెక్రటరీ 'డిమిత్రి పెస్కోవ్' వద్ద కూడా ఉన్నట్లు తెలుస్తోంది. రిచర్డ్ మిల్లే 52-04 బ్లూ సఫైర్ ఒకే పీస్‌తో తయారు చేశారు. ఇది చూడటానికి చాలా ప్రత్యేకంగా కనిపిస్తుంది.

## పేదలకు ఇళ్లు కట్టిస్తామని వైసీపీ ప్రభుత్వం మోసం చేసింది

### మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం

### 35వ డివిజన్, మంగళవారి కాలనీలో

### మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమం

### ఇంటి కోసం పేదలు డబ్బు చెల్లిస్తే.. అతీగతి లేదు

### అధైర్య పడవద్దు.. ప్రతి ఒక్కరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామన్న దగ్గుపాటి

అనంతపురం అర్బన్, : పేద ప్రజలకు ఇళ్లు కట్టిస్తామని వారితో డబ్బు తీసుకుని వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలోని 35వ డివిజన్ లో ఆయన మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ రాజారావు, మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులతో కలసి ఉదయం 7గంటల నుంచే మంగళవారి కాలనీలో ఇంటింటికీ వెళ్తూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ప్రధానంగా డ్రైనేజీ, వీధి లైట్లు, విద్యుత్ పోల్స్ సరిగా లేకపోవడాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వాటిపై సంబంధిత అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలిచ్చారు. తాము గత ప్రభుత్వంలో ఇంటి కోసం 25వేల వరకు డబ్బు చెల్లించామని.. అయితే ఇప్పటి వరకు అతీగతీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి



మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో అన్ని వ్యవస్థల్ని నాశనం చేయడమే కాకుండా.. ఇలా ప్రజల్ని కూడా మోసం చేశారన్నారు. ఎంతో ఆశతో పేదలు ఇంటికి కోసం డబ్బు చెల్లిస్తే.. అసలు అవి ఏమయ్యాయో కూడా చెప్పలేని దుస్థితి ఉందన్నారు. అసలు ఎవరికి ఎక్కడ ఇళ్లు మంజూరైందో కూడా చెప్పలేని దుస్థితి ఉందన్నారు. అందుకే ఇళ్లు లేని ప్రతి ఒక్కరికీ నూతనంగా ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వం తీస్నుంటుందన్నారు. మరోసారి దీని సమగ్రంగా సర్వే చేయించి వివరాలు తెలుసుకుంటామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ



కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, పద్మశాలి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, నగర ఉపాధ్యక్షుడు గోళ్ల సుధాకర్ నాయుడు, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ మృతితో అహ్మద్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సైపుద్దిన్, మహిళా నాయకురాలు చరిత, టిడిపి నాయకులు వన్నూరప్ప, వెంకటేశ్వర రెడ్డి, ఓంకార్ రెడ్డి, ధరూర్ ఓబుల్ నాయుడు, ఈడిగ నాగభూషణం, మాజీ ఎంపిపి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.


మరో ఉదయం


## సంపాదకీయం

# ఉచితాలతో అప్పుల ఊబిలోకి!

‘ప్రజలకు స్వీట్ల మాదిరి ఉచితాలను పంచిపెడుతూ పోతే ఆధునిక భారత దేశం అంధకార యుగంలోకి జారిపోతుంది.. ఉచితాలను అమలు చేస్తే ఎక్స్‌ప్రెస్ వేలు, విమానాశ్రయాలు, రక్షణ కారిడార్లను నిర్మించలేం’ అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2022 జూలై 16న యూపీలో బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ వేను ప్రారంభిస్తూ హెచ్చరించారు. మోదీ దారిలో కేంద్రమంత్రులు కూడా ఉచితాలను విమర్శించారు. అయితే ఆ తర్వాత ఏడాదే మధ్యప్రదేశ్‌లో లాడ్లీ బెహనా పథకం క్రింద మహిళలకు నెలకు రూ. 1250 చొప్పున చెల్లిస్తామని, క్రమంగా దాన్ని రూ. 3వేల వరకు పెంచుతామని బీజేపీ ప్రకటించడంతో ఆ రాష్ట్రంలో ఆ పార్టీ అధికారంలోకి రాగలిగింది. ఈ పథకాన్ని ‘గేమ్ ఛేంజర్’గా ఆ పార్టీ నేతలే అభివర్ణించారు. మధ్యప్రదేశ్‌లోనే కాదు, ఆ తర్వాత ప్రతి రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఉచితాల మీద ఉచితాలను ప్రకటిస్తూ ఎన్నికల్లో ప్రయోజనం పొందింది. ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో కూడా లడ్కీ బెహన్ పథకం వల్ల బీజేపీకి పెద్ద ఎత్తున మహిళలు ఓట్లు వేశారు. ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కనీవినీ ఎరుగని స్థాయిలో ప్రకటిస్తున్న ఉచితాల హామీలను బట్టి చూస్తే ఈ పార్టీయేనా గతంలో ఉచితాలను వ్యతిరేకించింది అని ఆశ్చర్యం కలుగుతుంది. దేశ రాజకీయాల్లో ఈ ఉచితాల సంస్కృతి ఎంత పెనవేసుకుపోయింది అంటే ఆర్థిక వ్యవస్థపై దీని వల్ల తీవ్రమైన భారం పడుతుంది అని తెలిసినా ఏ రాజకీయ పార్టీ కూడా ఉచితాలను ప్రకటించేందుకు వెనుకాడడం లేదు. ఉచితాలను సమర్థంగా అమలు చేస్తే అధికారంలోకి తప్పకుండా రాగలుగుతాం అని ఆమ్ ఆద్మీ పార్టీ పలు ఎన్నికల్లో నిరూపించింది. మంచి నీరు, విద్యుత్, ఆరోగ్యం, విద్య, మహిళలకు బస్సు ప్రయాణం, వృద్ధులకు తీర్థ యాత్ర.. ఇలా ప్రతి రంగంలోనూ ఉచితాలను ప్రవేశపెట్టి అమలు చేయడం ద్వారా 2013 నుంచి ఇప్పటి వరకూ ఆప్‌కు ఎన్నికల్లో తిరుగులేకుండా పోతోంది. ఢిల్లీ మద్యం కేసులో అరెస్ట్ అయి జైలు నుంచి విడుదల అయిన తర్వాత ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మరిన్ని ఉచితాలను ఎడా పెడా ప్రకటించారు. మహిళలకు ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన క్రింద నెలకు రూ. 2100 చొప్పున నగదు బదిలీ చేస్తామని, ఆలయాలు, గురుద్వారాల్లో పూజారులకు నెలకు రూ. 18వేల చొప్పున గౌరవ వేతనం చెల్లిస్తామని, ఆటోడ్రైవర్లకు, వారి కుటుంబ సభ్యులకు కూడా బీమా, వివాహాలు, స్కూలు యూనిఫారంల రూపంలో ఆర్థిక సహాయం అందిస్తామని, ఢిల్లీలో అద్దె గృహాలలో ఉన్న వారందరికీ ఉచిత విద్యుత్, నీరు సరఫరా చేస్తామని ఈ ఎన్నికల్లో ఆప్ అధినేత ప్రకటించి ప్రత్యర్థి పార్టీలను కూడా ఆత్మరక్షణలో పడేలా చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా గెలవాలనుకుంటున్న బీజేపీ తాను కూడా ఉచితాల వర్షాన్ని కురిపించింది. కేజ్రీవాల్ కంటే ఒక అడుగు ముందుకు వేసి మహిళలకు రూ. 2500 చొప్పున నెలకు చెల్లిస్తామని, గర్భిణీ స్త్రీలకు రూ. 21వేలతో పాటు ఆరు పోషకాహార కిట్లను పంచిపెడ్తామని బీజేపీ ప్రకటించింది. తమ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా ఇది కేవలం మొదటి భాగం మాత్రమే అనడాన్ని బట్టి కేజ్రీవాల్ ఆ పార్టీపై ఎంత ప్రభావం చూపుతున్నారో అర్థమవుతుంది. ఢిల్లీ మాత్రమే కాదు, ఇప్పుడు యావద్దేశమూ ఉచితాల బాటలో పయనిస్తోంది. 202425లో 9 రాష్ట్రాలు మహిళలకు నగదు బదిలీ క్రింద రూ. లక్ష కోట్లు ఖర్చు పెట్టాయని చట్టసభల పనితీరును అధ్యయనం చేసే పీఆర్ఎస్ పరిశోధనా సంస్థ వెల్లడించింది. రూ. 76 వేల కోట్ల ఢిల్లీ బడ్జెట్‌లో దాదాపు రూ. 15వేల కోట్లకు పైగా ఉచితాలకు, సబ్సిడీలకే ఖర్చవుతుందని, రూ. 8,159 కోట్ల మేరకు బడ్జెటరీ లోటు ఏర్పడుతుందని, పెద్ద ఎత్తున అప్పులు చేయక తప్పదని తెలిసి కూడా కేజ్రీవాల్ తిరిగి అధికారంలోకి రావడానికి ప్రజలకు హామీలను కురిపించక తప్పడం లేదు. జాతీయ చిన్నపొదుపు మొత్తాల నిధి నుంచి కూడా ఆప్ ప్రభుత్వం అప్పులు చేసి రోజువారీ ఖర్చులను భరించాల్సి వస్తోంది. కేంద్ర ఆర్థిక పరిస్థితి కూడా అంత దివ్యంగా ఏమీ లేదు. ఈ ఆర్థిక సంవత్సరాంతానికి మార్కెట్ అప్పులతో సహా కేంద్రం అప్పులు రూ. 185 లక్షల కోట్లకు చేరుకోబోతున్నాయి. జీడీపీలో 56.8 శాతం దేశం అప్పులే ఉన్నాయి. ప్రతి ఏడాదీ రూ. 30 లక్షల కోట్లు ప్రభుత్వం అదనంగా అప్పులు చేయాల్సి వస్తున్నది. రాష్ట్రాల పరిస్థితి కూడా ఇంతకంటే దారుణంగా ఉన్నది. ఎన్నికల్లో గెలిచేందుకు రకరకాల ఉచితాలను ప్రకటించిన ప్రభుత్వాలు వాటిని అమలు చేయడం కోసం నానా కష్టాలు పడాల్సి వస్తోంది. మహారాష్ట్రలో లడ్కీ బెహనా పథకం అమలు చేసేందుకు ఏటా రూ. 46వేల కోట్లు ఎలా తేవాలా అని ప్రభుత్వం గింజుకుంటున్నట్లు సమాచారం. నగదు బదిలీల వల్ల ప్రజల వినియోగ సామర్థ్యం పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఎంతో కొంత తోడ్పడుతుందనే వాదన ఒకటి ఉన్నది. అయిత నిరుత్పాదక వ్యయం వల్ల జరిగే నష్టాలు అన్నీ ఇన్నీ కావు కదా. ప్రజలకు చేతినిండా పని కల్పించలేని ప్రభుత్వాల అసమర్థత వల్ల ఆర్థిక వ్యవస్థకు ఎంత మేరకు నష్టం జరుగుతుందో, దాని వల్ల సమాజంలో జరిగే నష్టాలు ఎన్నో కూడా ఊహించవచ్చు. ‘ఏదీ ఉచితంగా లభించదు. కొందరికి లభించే ఉచితాలకు సమాజంలో మరెవరో చెల్లించాల్సి వస్తుంది’ అని ఆర్థికవేత్తలు అంటున్నారు. వేల కోట్లు బ్యాంకులకు అప్పులు బాకీపడిన, విదేశాలకు పరారైన, కోట్ల రూపాయలు పన్నులు ఎగ్గొట్టిన, రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చిన సంపన్నులు మాత్రం ఈ ఉచితాలను భరించడం లేదన్నది మాత్రం వాస్తవం. అందుకే దేశంలో అసమానతలు తగ్గించాలంటే లక్షల కోట్లకు పడగలెత్తిన (సూపర్ రిచ్) సంపన్నులపై మరిన్ని పనులు విధించినప్పుడే దేశంలో అసమానతలు తగ్గుతాయని గత ఏడాది ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో జరిగిన ఒక సెమినార్‌లో ప్రసంగించిన ఫ్రెంచ్ ఆర్థికవేత్త థామస్ పికెటీ అన్నారు. దేశం సంపదలో 40 శాతం పైగా కేవలం ఒక శాతం సంపన్నులు కబళించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బహుశా కార్పొరేట్లకు, సంపన్నులకు రుణాలను రద్దు చేయడం, భారీ ప్యాకేజీని ప్రకటించడం, కొంతమంది సంపన్నులకు అనుకూలంగా విధానాలను రూపొందించడాన్ని ప్రజలు ప్రశ్నిస్తారనే భయంతోనే దేశంలో రాజకీయ పార్టీలు వారిని ప్రలోభపెట్టేందుకు ఉచితాలను ప్రయోగిస్తున్నారేమో అన్న అనుమానం కూడా లేకపోలేదు.

# రాజకీయ ఉపన్యాసాలు చేయొద్దు..
# ప్రకాష్‌కు కాళేశ్వరం కమిషన్ చురక





హైదరాబాద్, జనవరి 22: కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై కాళేశ్వరం కమిషన్ విచారణ కొనసాగుతోంది. ఈరోజు విచారణకు నీటిపారుదలరంగ నిపుణులు వి. ప్రకాష్ విచారణకు హాజరయ్యారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ప్రకాష్ అఫిడవిట్ ఇచ్చారు. అఫిడవిట్‌పై కమిషన్ క్రాస్ ఎగ్జామిన్ చేసింది. మీ ఆలోచనలు అఫిడవిట్‌లో పెట్టారా అని కమిషన్ ప్రశ్నించగా.. లేదని సమాధానం ఇచ్చారు. కమిషన్‌కు సపోర్ట్ చేయడానికి తాను అఫీడవిట్ ఇచ్చినట్లు ప్రకాష్ తెలిపారు. కమిషన్‌కు బయట వ్యక్తుల సపోర్ట్ కోరుకోవడం లేదని.. రికార్డులు అధికారిక డాక్యుమెంట్స్ సహకారం ఉందని కమిషన్ స్పష్టం చేసింది. కమిషన్ ముందు రాజకీయ ఉపన్యాసాలు చేయొద్దని చురకలంటించినట్లు తెలుస్తోంది. అధికారికంగా రికార్డులు డాక్యుమెంట్స్ ఉంటే మాత్రమే మాట్లాడాలి, చెప్పాలని కమిషన్ స్ట్రాంగ్‌గా చెప్పినట్లు సమాచారం. ప్రాణహిత చేవెళ్లను కాలేశ్వరం ప్రాజెక్టుగా ఎందుకు మార్చారని.. తుమ్మిడిహట్టి నుంచి ప్రాజెక్ట్‌ను మేడిగడ్డకు ఎందుకు మార్చారని కమిషన్ ప్రశ్నించగా.. ప్రజల డిమాండ్ – నీటి లభ్యత మేరకే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగిందని ప్రకాష్ తెలిపారు. రిటైర్డ్ ఇంజనీర్ల ఎక్స్‌పర్ట్ కమిటీ మేడిగడ్డ బ్యారేజీకి వ్యతిరేకంగా రిపోర్ట్ ఇచ్చింది కదా? కమిషన్ అడిగిన ప్రశ్నకు.. మేడిగడ్డ వద్ద కట్టొద్దని రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ చెప్పలేదని ప్రకాష్ సమాధానం ఇచ్చారు. 2016లో హరీష్, ఈటెల, తుమ్మల ఆధ్వర్యంలో సబ్ కమిటీ కాలేశ్వరం ప్రస్తావన తేలేదు కదా? అన్న కమిషన్ ప్రశ్నకు... వారిచ్చిన ప్రాజెక్టుల రిపోర్టు ఆధారంగానే నీటి లభ్యత అంశాన్ని బేరీజ్ చేసుకుని కాళేశ్వరం నిర్మాణం జరిగిందని నీటిపారుదలరంగ నిపుణులు వి. ప్రకాష్ సమాధానం ఇచ్చారు.

### ఈరోజు అప్పై చేసినా ఇస్తాం: మంత్రి ఉత్తమ్..

కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసిన తర్వాత ప్రకాష్ మాట్లాడుతూ.. మేడిగడ్డ ప్రాజెక్టుపై కాళేశ్వరం కమిషన్‌ను తప్పుదో పట్టిస్తున్నారన్నారు. మేడిగడ్డ కట్టవద్దని రిటైర్డ్ ఇంజనీర్స్ ఎక్స్పర్ట్ కమిటీ రిపోర్ట్ ఇవ్వలేదని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ కూడా అలాంటి అభిప్రాయం వ్యక్తం చేయలేదన్నారు. ప్రజల డిమాండ్, ఎక్స్పర్ట్ ఇంజనీర్ల అభిప్రాయాలను గత ప్రభుత్వం పరిగణలోకి తీసుకుందని తెలిపారు. తన అభిప్రాయాలను కాళశ్వరం కమిషన్ సానుకూలంగా స్పందించిందని ప్రకాష్ పేర్కొన్నారు.

# అమ్మగా ఆ వేదన తెలుసు!



నాలుగేళ్ల తన పిల్లాడికి ఆటిజమ్ అని తెలిసి తల్లడిల్లిపోయింది. కొడుకు కోసం ఎంతో శ్రమపడింది. అతడిలా బాధపడుతున్న మరికొంతమంది పిల్లలకు తల్లయింది. వారందరి కోసం తన ఉద్యోగాన్ని వదిలేసి... ఆటిజమ్ కేంద్రాన్ని నెలకొల్పిన శ్రీనగర్ టీచరమ్మ కుల్సుమా సేవా పథం ఇది... “అబ్బాయి పుట్టాడని ఆనందపడేలోపే విధి మా జీవితాలను తలకిందులు చేసింది. మేం కన్న కలలన్నీ మాయమైపోయాయి. ఎంతగొప్పగా ఊహిచుకున్నాం.. వాడి భవిష్యత్తుని! పిల్లాడైతే పెరుగుతున్నాడు కానీ... మానసికంగా పరిపక్వత మాత్రం సాధించలేకపోతున్నాడు. ఇది మమ్మల్ని కలచివేసింది. వాడికి నాలుగేళ్లు వచ్చాయి. చెప్పింది అర్థం చేసుకోలేకపోతున్నాడు. వాడంతట వాడు ఏ పనీ చేసుకోలేకపోతున్నాడు. వాడిలో వాడు బిగ్గరగా నవ్వుకొంటున్నాడు. అంతలోనే ఏడుస్తున్నాడు. శ్రీనగర్ మా స్వస్థలం. మా అబ్బాయి ఫర్మాన్‌ను స్థానిక వైద్యులకు చూపించినా ఎలాంటి ఫలితం కనిపించలేదు. దీంతో ఢిల్లీకి వెళ్లి అక్కడి ఓ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో డాక్టర్లను సంప్రతించాం. వాళ్లు ‘ఆటిజమ్’గా నిర్ధరించారు.

ఢిల్లీ చుట్టూ ఆరేళ్లు...

ఫర్మాన్ చికిత్స కోసం తరచూ కశ్మీర్ నుంచి ఢిల్లీ వెళ్లివచ్చేదాన్ని. అలా ఆరేళ్లు తిరిగాను. అదే సమయంలో నేను కూడా ఆటిజమ్‌పై క్రాష్ కోర్స్ ఒకటి చేశాను. ఆక్యుపేషనల్, స్పీచ్ థెరపీల్లో శిక్షణ తీసుకున్నాను. గురుగ్రామ్‌లో ఆటిజమ్‌పై జరిగిన అనేక వర్క్‌షాపుల్లో పాల్గొన్నాను. పలు సంస్థల్లో వాలంటీర్‌గా పని చేసి, అనుభవం గడించాను. ఇవన్నీ ఇంటి దగ్గర మా అబ్బాయిని జాగ్రత్తగా చూసుకోవడానికి. ఢిల్లీలో చికిత్స తరువాత వాడిని ఇంటికి తీసుకువచ్చాం. అయితే లోయలో ఆటిజమ్ కేంద్రమే లేదు. ఆరా తీస్తే ఫర్మాన్‌లాంటి పిల్లలు మా ప్రాంతంలో చాలామందే ఉన్నారని తెలిసింది.

మావాడి కోసం...

నేనైతే మా అబ్బాయిని ఢిల్లీకి తీసుకువెళ్లి చికిత్స చేయించాను. వాడి కోసమే ఆటిజమ్ కోర్స్ కూడా చదివాను. కనుక వాడిని ఎలా చూసుకోవాలో... అలాంటి పిల్లల ప్రవర్తన ఎలా ఉంటుందో నాకు తెలుసు. అది అందరు తల్లితండ్రులకూ సాధ్యం కాదు కదా! మరి వాళ్ల పరిస్థితి ఏంటి? ఈ ఆలోచనతోనే శ్రీనగర్‌లోని బెమినా ప్రాంతంలో ‘ఎక్సెప్షనల్ మైండ్స్’ పేరిట ఆటిజమ్ సెంటర్ ఒకటి నెలకొల్పాను. దాంతోపాటు మూడేళ్ల కిందట స్కూల్ కూడా ప్రారంభించాను. ఇప్పుడు ఫర్మాన్‌కు పదహారేళ్లు. వాడితోపాటు మరో ఇరవై మంది పిల్లలున్నారు. నాకు మా అబ్బాయి ఎంతో... మిగిలినవారు కూడా అంతే! వీళ్లందరినీ చూసుకోవడానికి నా టీచర్ ఉద్యోగానికి రాజీనామా చేశాను. ఇప్పుడు ఈ కేంద్రంలో నాతోపాటు మరొక మహిళ కూడా సేవలందిస్తున్నారు.

ముందుగానే గుర్తిస్తే...

పిల్లల్లో ఆటిజమ్ లక్షణాలను ముందుగానే గుర్తిస్తే... వారిలో మార్పు తీసుకురావచ్చు. విద్య, పునరావాసం ద్వారా ప్రత్యేక లక్షణాలుగల పిల్లల సాధికారతే నా లక్ష్యం. మా కేంద్రంలో కొంతమంది పిల్లలు ఆటిజమ్‌తో పాటు నరాల సంబంధిత రుగ్మతలతో కూడా ఇబ్బంది పడుతున్నారు. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని మా దగ్గర బిహేవియరల్, ఆక్యుపేషన్, స్పీచ్, లాంగ్వేజ్, ఓరల్ ప్లేస్‌మెంట్, ఫిజియో, మ్యూజిక్- ఆర్ట్ థెరపీలు అందిస్తున్నాం. వీటివల్ల వారిలో మానసిక పరివర్తన వస్తుంది. స్నానం చేయడం, డ్రెస్‌లు వేసుకోవడం, తినడంలాంటి పనులు వేరొకరి సాయం లేకుండా వారే చేసుకోగలుగుతారు.

### వారి కోసమే...

ఈ పునరావాస కేంద్రం కోసం ఒక భవనం అద్దెకు తీసుకున్నాం. పిల్లల్ని చూసుకోవడానికి కొంతమందిని నియమించాం. కేంద్రానికి వచ్చే పిల్లల తల్లితండ్రుల నుంచి నామమాత్రపు ఫీజు వసూలు చేస్తున్నాం. ఆ మొత్తాన్ని భవనం అద్దె, స్టాఫ్ జీతాలకు వెచ్చిస్తున్నాం. అయితే స్కూల్‌లో సేవలకు ఫీజు తీసుకోవడంలేదు. ప్రభుత్వం నుంచి గానీ, కార్పొరేట్ సంస్థల నుంచి గానీ మాకు ఎలాంటి సహకారం లేదు. దాని కోసం నేను ఎదురుచూడను. దీని నిర్వహణకు మావారు డబ్బు సమకూరుస్తున్నారు. తల్లితండ్రులను నేను కోరేది ఒక్కటే... ఒకవేళ మీ పిల్లలకు ఆటిజమ్ అని తెలిస్తే, వారిని తక్కువ చేసి చూడవద్దు. ఒక భారంగా భావించకుండా... ప్రేమను పంచండి. వాళ్లు ప్రత్యేకమైన పిల్లలు... కనుక వారిపై ప్రత్యేక శ్రద్ధ కూడా అవసరమని మరువకండి.

# గూగుల్ క్లౌడ్ విస్తరణకు ఏపీ అనుకూలం
# : దావోస్ లో సీఎం చంద్రబాబు

విశాఖలో డిజైన్ కేంద్రం ఏర్పాటును పరిశీలించాలని గూగుల్ కు విజ్ఞప్తి

మూలపేటలో పెట్టుబడులకు పెట్రోనాస్ సంస్థకు ఆహ్వానం

దావోస్ లో మూడో రోజు కూడా చంద్రబాబు కీలక సమావేశాలు



సర్వర్‌ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్న గూగుల్ విశాఖపట్నంలో డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాల్సిందిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌ను కోరారు. గూగుల్ క్లౌడ్ తన సర్వర్ సప్లై చైన్ అనుసంధానించేలా తయారీ యూనిట్‌ను ఏపీలో నెలకొల్పాలని థామస్ కురియన్‌కు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. సర్వర్ నిర్వహణ సేవల విషయంలో ఏపీని ప్రధాన కేంద్రంగా చేసుకోవాలని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని థామస్ కురియన్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో భాగంగా దావోస్ వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. మూడో రోజు పర్యటనలో రాష్ట్రానికి పెట్టుబడుల్ని ఆకట్టుకునేందుకు ప్రముఖ సంస్థల అధిపతులతో చర్చలు జరిపారు.

### గూగుల్‌తో ఇప్పటికే పలు ఒప్పందాలు

క్లౌడ్ ప్రొవైడింగ్ రంగంలో ప్రపంచంలో మూడో అతి పెద్ద సంస్థ అయిన గూగుల్ క్లౌడ్.. తన ప్లాట్‌ఫామ్ కింద ఇప్పటికే భారత్‌లోని ఢిల్లీ, ముంబైలో రెండు క్లౌడ్ రీజియన్లు ఏర్పాటు చేసింది. ఇటీవల విశాఖపట్నంలో తమ ‘డేటా సిటీ’ ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకుంది. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగాన్ని అభివృద్ధి చేయడానికి, రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలను పెంపొందించేందుకు ఏపీతో ఒప్పందం చేసుకుంది.

### పెట్రోనాస్ ప్రెసిడెంట్‌తో ముఖ్యమంత్రి చర్చలు

పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముహమ్మద్ తౌఫిక్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. ‘పెట్రోనాస్’ మలేషియాకు చెందిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కంపెనీ. ప్రస్తుతం గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా, గ్రీన్ మాలిక్యులస్‌కు సంబంధించి భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. 2030 కల్లా ఏడాదికి 5 మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు సంబంధించి కాకినాడ ప్లాంటులో రూ. 13,000 కోట్ల నుంచి రూ. 15,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. పెట్రోకెమికల్ హబ్‌గా అవతరిస్తున్న మూలపేటలోనూ, అలాగే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌లోనూ పెట్టుబడులు పెట్టాల్సిందిగా ముహమ్మద్ తౌఫిక్‌ను ముఖ్యమంత్రి ఆహ్వానించారు.

### పెప్సీకో అధిపతులతో సమావేశం

పెప్సీకో ఇంటర్నేషన్ బెవరేజస్ సీఈవో యూజీన్ విల్లెంసెన్, పెప్సీకో ఫౌండేషన్ ఛైర్మన్ స్టీఫెన్ కెహోతో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. పెప్సీకో ప్రపంచంలో రెండో అతిపెద్ద ఫుడ్ బెవరేజెస్. ఇప్పటికే ఏపీలోని శ్రీసిటీలో బాటిలింగ్ ప్లాంట్ నిర్వహిస్తున్న పెప్సికో బెవరేజెస్... విశాఖపట్నాన్ని గ్లోబల్ డెలివరీ సెంటర్‌గా చేసుకుని పెప్సీకో డిజిటల్ హబ్‌ను ఏర్పాటు చేయవచ్చని ముఖ్యమంత్రి సూచించారు. గ్లోబల్ బిజినెస్ సర్వీస్ సెంటర్‌ను విశాఖకు విస్తరించాల్సిందిగా కోరారు. కుర్‌కురే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుతో పాటు పెప్సీకో తమ సప్లై చైన్ ద్వారా రైతులకు ప్రయోజనం చేకూర్చేలా ఏపీసీఎన్‌ఎఫ్‌తో భాగస్వామ్యం కావాలని సూచించారు. బహ్రెయిన్ ప్రైమ్ మినిస్టర్ కార్యాలయ ప్రతినిధి హమద్ అల్ మహ్మూద్, ముంతాలకత్ సీఈవో అబ్దుల్లా బిన్ ఖలీఫా అల్ ఖలీఫాతోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలను వివరించిన ముఖ్యమంత్రి... స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కోసం ఏపీకి రావాలని వారిని ఆహ్వానించారు.

## విశాఖ రెడ్ క్రాస్ షెల్టర్‌ను సందర్శించిన ఐఏఎస్ రూప మిశ్రా

ఎన్‌యూఎల్ఎం జాయింట్ సెక్రటరీ రూపా మిశ్రాతో పాటు జీవీఎంసీ అధికారులు.




విశాఖపట్నం : పెదవాల్తేరు దళాయివారి వీధిలో జీవీఎంసీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హోంలెస్ షెల్టర్‌ను గురువారం పలువురు అధికారులు సందర్శించారు. ఎన్‌యూఎల్ఎం (నేషనల్ అర్బన్ ల్కైవ్ మిషన్) జాయింట్ సెక్రటరీ రూపా మిశ్రాతో పాటు అదే విభాగానికి చెందిన మౌగోల్మామ్, యూసీడీ పీడీ సత్యవేణి, ఏపీడీ రాము, జోనల్ కార్యాలయ సిబ్బంది ఇక్కడి షెల్టర్‌ను సందర్శించి పరిస్థితులపై ఆరా తీశారు. ఆశ్రయం పొందుతున్న వారితో కష్టసుఖాలు మాట్లాడి, వారి వివరాల్ని అడిగి తెలుసుకున్నారు. షెల్టర్ నిర్వాహకులు మురళీ ఇక్కడి వివరాల్ని తెలియజేశారు.మురళి సేవలను అభినందించారు.

## తాడూరు కొత్తవలసలో పొలం పిలుస్తోంది



పాచిపెంట :పాచిపెంట మన్యం జిల్లా.. చిరుధాన్యాల సాగు విస్తీర్ణంను పెంచాలని సాగు విస్తీర్ణంతోపాటు దిగుబడులను కూడా పెంచే దిశగా రైతులు ఆలోచనలు చేయాలని మేలైన వ్యవసాయ పద్ధతులను తెలియజేయడం పొలం పిలుస్తుంది కార్యక్రమం. అని వ్యవసాయ అధికారి కే తిరుపతి రావు అన్నారు. తాడూరు కొత్తవలస గ్రామంలో రైతు గమ్మెల ఎర్రయ్య పొలంలో గులి పద్ధతిలో చోడి పంట ప్రదర్శన క్షేత్రాన్ని ఏర్పాటు చేశారు. గులి చోడి సాధారణ పద్ధతి కంటే దాదాపు రెట్టింపు దిగుబడి ఇస్తుందని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి చిరుధాన్యాలను సరియైన మద్దతు ధర కల్పించి కొనుగోలు చేస్తుందని కాబట్టి రైతులు చోడి పంట విస్తీర్ణాన్ని పెంచుతూ దిగుబడిని కూడా పెంచేదిగా ఆలోచనలు చేయాలని కోరారు. అనంతరం రైతు చింత గంగయ్య పెరటి తోటలో పెంచుతున్న ద్రాక్ష చెట్టును పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా ద్రాక్ష చెట్టు బాగా కాపు కాస్తుందని చింతపల్లి నుండి తీసుకువచ్చానని ఇప్పటివరకు ఎలాంటి తెగుళ్లు కూడా ఆశించలేదని కొన్ని కిలోలు ఊర్లో రైతులకు మరికొంత సాలూరు మార్కెట్ కు పంపించేసానని తెలిపారు. పెరటి ద్రాక్ష సాగు చేపట్టినట్లయితే అదనపు ఆదాయం వస్తుందని రైతులందరూ ప్రయత్నించాలని వ్యవసాయ అధికారి తెలిపారు . దిగవశీల గ్రామంలో రైతులతో రాబోయే ఖరీఫ్ సీజనకు పంటల ప్రణాళిక పై చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు దినేష్ కుమార్ ప్రకృతి సేద్య యల్ వన్ తిరుపతి నాయుడు పాల్గొన్నారు.

## గురువు నాయుడుపేట గ్రామంలోపశుఆరోగ్య శిబిరాలు

పాచిపెంట : మన్యం జిల్లా.. బుధవారం గురువు నాయుడుపేట గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మేకలు, గొర్రెలు,దూడాలు నాలుమందులు, ఇవ్వడం జరిగింది. ఆవులు, గేదెలు చూడు తనిఖీలు గర్భాశయంలో ఇబ్బంది ఉన్న ఆవులుకి గేదెలకి తనిఖీ చేసి మెడిసిన్ ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సాలూరు పశు వైద్య అసిస్టెంట్ డైరెక్టర్ సన్యాసి నాయుడు తోపాటు పాంచాలి పశువైద్యాధికారి ప్రియాంక గ్రామ పశు వైద్య సహాయకులు పాల్గొనడం జరిగింది.



## విజయనగరం జిల్లా పలు ప్రాంతాలకు చెందిన చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులందరిని తీసుకొని వెళ్లి అరుణాచలంలో గిరి ప్రదర్శన చేసిన మన సిరమ్మ.

విజయనగరం,: అరుణాచలం. 22 జనవరి 2025, తమిళనాడు రాష్ట్రం, అరుణాచలంలో విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం





సమన్వయకర్త శ్రీ మజ్జి శ్రీనివాసరావు ( చిన్న శ్రీను) గారి కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ )విజయనగరం జిల్లా పలు ప్రాంతాలకు చెందిన సోల్జర్స్ సభ్యులందరినీ తీసుకొనివెళ్లి మంగళవారం నాడు గిరిప్రదక్షిణ చేసి అనంతరం అరుణాచలేశ్వర స్వామి వారిని దర్శించుకుని పట్టు వస్త్రాలు,



సమర్పించారు. తదనంతరం వేద పండితులు ఆశీర్వచనం పొందారు. అనంతరం సోల్జర్ సభ్యులందరినీ పాండిచ్చేరి తీసుకుని వెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర ( సిరమ్మ), చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, సోల్జర్ సభ్యులు అందరు పాల్గొన్నారు.

## జరజాపు పేటలో ఫిబ్రవరి 20, 21, 22 తేదీల్లో నాటక పరిషత్

డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ చనమల్లు వెల్లడి.

- రెండు తెలుగు రాష్ట్రాల కళాకారులు రాక.

- మూడు రోజుల పాటు సాగనున్న నాటక పండుగ.

- బ్రోచర్ ను ఆవిష్కరించిన చనమల్లు వెంకటరమణ తదితరులు.



విజయనగరం : నెల్లిమర్ల నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో ఫిబ్రవరి 20 నుంచి మూడు రోజుల పాటు రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో శ్రీ ఆరిపాక బ్రహ్మానందం స్మారక నాటక పోటీలు నిర్వహించనున్నట్లు పోటీల నిర్వహణ కమిటీ కన్వీనర్, డి.సి.సి.బి మాజీ వైస్ చైర్మన్, జనసేన పార్టీ నాయకుడు చనమల్లు వెంకటరమణ వెల్లడించారు. జరజాపుపేటలోని శ్రీవెంకటేశ్వర మురళీకృష్ణ కళ్యాణ మండపంలో బుధవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నాటక పోటీలకు సంబంధించిన బ్రోచర్ ను జరజాపుపేట గ్రామ పెద్దలతో కలిసి చనమల్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోటీల వివరాలను ఆయన వెల్లడించారు. ఫిబ్రవరి 20వ తేదీన రాత్రి 7 గంటలకు కళాంజలి (హైదరాబాద్) కళాకారులు "రైతే రాజు" నాటికను, 8.30 గంటలకు శ్రీసాయి కార్తీక్ క్రియేషన్స్ (కాకినాడ) కళాకారులు "ఎడారి లో వాన చినుకు" నాటికను ప్రదర్శిస్తారని తెలిపారు. 21న రాత్రి 7 గంటలకు శార్వాణి గ్రామీణ గిరిజన సాంస్కృతిక సేవా సంఘం (బొరివంక, శ్రీకాకుళం జిల్లా) కళాకారులు 'కొత్త పరిమళం" నాటికను, రాత్రి 8.30 గంటలకు విజయనగరానికి చెందిన సౌజన్య కళా స్రవంతి (ఉత్తరాంధ్ర) కళాకారులు "దేవరాగం" నాటికను ప్రదర్శిస్తారని చనమల్లు వివరించారు. 22న రాత్రి 7 గంటలకు కరీంనగరకు చెందిన చైతన్య కళా భారతి కళాకారులు "చీకటి పువ్వు" నాటికను, రాత్రి 8.30 గంటలకు తెలుగు కళాసమితి (విశాఖపట్నం) కళాకారులు "నిశ్శబ్ధమా నీ ఖరీదెంత?' నాటికను ప్రదర్శిస్తారని చనమల్లు వివరించారు. ఉత్తమ ఉపాధ్యాయుడుగా, ఉత్తమ నటుడుగా, నాటిక పోటీల న్యాయ నిర్ణేతగా ఎన్నోసార్లు అవార్డులు సాధించిన స్వర్గీయ ఆరిపాక బ్రహ్మానందం మాస్టారి పేరిట ఈ నాటక పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పోటీలు ప్రతి రోజు రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతాయని, జరజాపు పేటకు చెందిన నేషనల్ ఆర్ట్స్ సమాజ్, నేషనల్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ ల ఆధ్వర్యంలో శ్రీవెంకటేశ్వర మురళీకృష్ణ కళ్యాణ మండపం ఆవరణలో జరుగుతాయని చనమల్లు వివరించారు. ఈ నాటక పరిషత్ ను గ్రామస్తులు, కళాకారులు, యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయిత్ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, గ్రామ పెద్దలు అవనాపు సత్యనారాయణ, ఎం. ఎం. నాయుడు, నల్లి బంగారు చంద్రశేఖర్, ఆరిపాక కృష్ణమాచారి, ఆరిపాక శ్రీనివాసరావు, ఆరిపాక రాము, మన్యపురి మోహనరావు, మద్దిల శ్రీను, అవనాపు మురళీకృష్ణ, తుమ్ము వెంకట రమణ, డొంక కృష్ణ, కిల్లంపల్లి రామారావు, బొలె సత్యనారాయణ, పెనుమత్స అప్పలరాజు, ఎడ్ల గోవిందరావు, సన్యాసిరావు, సూర్యారావు, దొర తదితరులు పాల్గొన్నారు.

## ఎంవీడీఎమ్ స్కూల్ లో సోలార్ ప్యానెల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

4 లక్షలతో వేదాంత కంపెనీ ఆధ్వర్యంలో సోలార్ ప్యానెల్ ఏర్పాటు.

సామాజిక విధిలో అనేక కార్యక్రమాలు చేస్తున్న వేదాంత ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే వంశీ.

దక్షిణ నియోజకవర్గంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపిన వేదాంత కంపెనీ సీఈఓ సతీష్.




విశాఖ దక్షిణం : 39వ వార్డు పరిధిలో గల లక్ష్మీ టాకీస్ వద్ద వున్న ఎంవిడియం హైస్కూల్ స్కూల్లో వేదాంత విజీసీబీ పోర్ట్ సహకారంతో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ విజ్ఞప్తి మేరకు 4 లక్షలతో ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెల్ ను ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రారంభించారు. స్కూల్ యాజ మాన్యం, ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే వంశీకృష్ణ స్పందించి తక్కువ సమయంలో సోలార్ ప్యానల్ ఏర్పాటు చేయడం పట్ల స్కూల్ యాజ మాన్యం,పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ వేదాంత కంపెనీ వారు సామాజిక విధి నిర్వహణ లో భాగంగా దేశ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం గర్వించదగ్గ విషయమే అని ఈ సందర్భంగా తెలిపారు. దక్షిణ నియోజకవర్గం లో ఎం వి డి ఎం స్కూల్ తో పాటు,ఉమెన్స్ కళాశాల మరియు మిగిలిన పాఠశాలలో కూడా పలు కార్యక్రమాలు చేపట్టాలని సీఈఓ సతీష్ ని కోరారు. ఈ సందర్భంగా వేదాంత సీఈవో సతీష్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ నిరంతరం తమ వద్దకు సౌత్ నియోజకవర్గ అభివృద్ధిలో పాల్గొనాలని , పలు స్కూళ్లతో పాటు ఆరోగ్యానికి సంబంధించిన సేవా కార్యక్రమాలు చేపట్టాలని ,పదేపదే సార్లు మా దృష్టి తీసుకు వస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు దక్షిణ నియోజకవర్గంలో సామాజిక విధిగా చేపడుదామని వేదాంతా కంపెనీ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సాధిక్, జనసేన పార్టీ సౌత్ ఇంచార్జ్ శివప్రసాద్ రెడ్డి,వేణు,కూటమి వార్డ్ అధ్యక్షులు చిన్న,దానేశ్,రాజు, లడ్డు బాయ్,హీరా,కోటమ్మా, శ్రీనివాస్,గోవిందమ్మ,ప్రణీత్, పలువురు నేతలు, ఉపాధ్యాయలు కార్యకర్తలు, వేదాంత కంపెనీ సీఎస్ఆర్ హెడ్ లక్ష్మి పాల్గొన్నారు.

## బొంతలకోటికి డాక్టర్ రామస్వామి జాతీయ పురస్కారం




గజపతినగరం : విద్య సామాజిక సేవ, సాహిత్య రంగంలో చేసిన సేవలకు గాను అత్యంత ప్రతిష్టాత్మకమైన గౌరవ ప్రదమైన డాక్టర్ కొణతాల రామలింగ స్వామి జాతీయ పురస్కారము బొంతల కోటిని వరించింది. గొప్పప్రకృతి శాస్త్రవేత్త,ప్రపంచ మేధావి ,పేరెన్నికగల మానవతావాది డాక్టర్ రామలింగస్వామి జాతీయ పురస్కారం ను 2025 వ సంవత్సరానికి గాను గజపతినగరానికి చెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు, ఐక్యరాజ్యసమితి అవార్డ్ గ్రహీత, గుర్ల తమ్మిరాజుపేట హైస్కూల్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు డాక్టర్ బొంత కోటి శంకర్రావు కి అనకాపల్లిలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో మాజీ మంత్రి ,అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మరియు కొణతాల రామలింగస్వామి ట్రస్ట్ సభ్యులు చేతుల మీదుగా అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ విద్యారంగంలో అచంచల విజయాలు సొంతం చేసుకొని , విద్యారంగం,సామాజిక సేవా రంగం లో విశిష్టమైనటువంటి సేవలను చేసి ఉపాధ్యాయులకు మార్గదర్శకమై, ప్రపంచం మెచ్చే విధంగా ,తన బోదనా విధానాన్ని అమలుచేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ను చరిత్రపుటల్లో నిలిపి, చైతన్య భారతి,లయన్స్ క్లబ్, నేషనల్ గ్రీన్ కోర్ ద్వారా విశిష్టమైనటువంటి సేవలు చేసి ఆదర్శప్రాయుడైన బొంతకోటిని అవార్డుతో సత్కరించడం విద్యారంగానికి లభించిన గొప్ప గౌరవంగా పేర్కొన్నారు. కనుమరుగై పోతున్న జానపద కళల్ని ప్రస్తుతతరానికి పరిచయం చేసి శిక్షణనిచ్చి, విద్యార్థులు, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించి, బడి అంటే గుడి కంటే గొప్పదనే విశ్వాసాన్ని తల్లిదండ్రులలో కలిగించి మహోన్నతమైన సేవ చేస్తున్న శంకరరావు పదుగురికి ఆదర్శమని కొనియాడారు. పాఠ్యాంశాలను పాటలుగా మలచి, జానపద కళారూపాలతో బోధనను కొనసాగించి, ఒత్తిడి ,ఆందోళన, భయము లేని పాఠశాల వాతావరణాన్ని సృష్టించి ఐక్యరాజ్యసమితి లాంటి ప్రపంచ మేధావులను ఆకర్షించిన బొంతలకోటి 2025 వ సంవత్సరానికి డాక్టర్ రామలింగస్వామి ట్రస్టు ద్వారా అందించడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొణతాల రామలింగస్వామి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ కొణతాల. లక్ష్మీపార్వతి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు -ట్రస్ట్ కన్వీనర్ ఫణిభూషణ్ శ్రీధర్ ,ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం ఏ .డి. అర్ వీరభద్రరావు, రాష్ట్ర విద్యుత్ నియంత్రణా మండలి సలహా కమిటీ సభ్యులు వెంకట రమణతదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బొంతలకోటి. శంకరరావు మాట్లాడుతూ ఇది తన 356 వ అవార్డ్ విశిష్ట అవార్డ్ కావడం కమిటీ చైర్మన్ కు, శాసన. సభ్యులుకొణతాల.రామకృష్ణ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ అవార్డ్ వచ్చిన సందర్భంగా జిల్లా విద్యా శాఖాధికారి యూ. మాణిక్యం నాయుడు, విద్యా ఉపవిద్యాశాఖాధికారులు కె.మోహన్ రావు,బి. వెంకటరావు లు పాఠశాల సిబ్బంది బొంతలకోటి కి అభినందనలు తెలిపారు.

## బిల్స్ గేట్స్‌తో సీఎం చంద్రబాబు భేటీ..



అమరావతి, జనవరి 22: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిను చాలా కాలం తర్వాత కలవడం ఆనందంగా ఉందని మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై తన సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. దావోస్ వేదికగా ప్రపంచ ఆర్థిక సదస్సు జరుగుతోంది. ఈ సదస్సులో మైక్రో సాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్‌తో సీఎం చంద్రబాబు, ఐటీ, విద్యా, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. ఈ సమావేశమనంతరం బిల్స్ గేట్స్ పైవిధంగా స్పంధించారు. అంతకుముందు బిల్స్ గేట్స్‌తో సీఎం చంద్రబాబుతోపాటు మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బిల్స్ గేట్స్‌తో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తమపై నమ్మకంతో మైక్రోసాఫ్ట్ కేంద్రాన్ని నెలకొల్పడం ద్వారా హైదరాబాద్ రూపురేఖలు మారి పోయిన విషయాన్ని ఈ సందర్భంగా బిల్ గేట్స్‌కు గుర్తు చేశారు. అలాగే దక్షిణ భారతదేశంలో బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ కార్యకలాపాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గేట్‌వేగా నిలపాలని కోరారు. ఇక శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఏపీలో ఐటీ అభివృద్ధికి సహాయ, సహకారాలను అందించాలని బిల్స్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయనున్న ప్రపంచ స్థాయి ఎఐ యూనివర్సిటీ సలహామండలిలో భాగస్వామ్యం వహించాలని ఆయనను సీఎం చంద్రబాబు కోరారు. మీ అమూల్యమైన సలహాలు తమ రాష్ట్రంలో ఐటి అభివృద్ధికి దోహదం చేస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఏపీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్ అండ్ డయాగ్నోస్టిక్స్‌ను ఏర్పాటు చేయడానికి బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ తరపున ఏపీ ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించండంటూ బిల్స్ గేట్స్‌ను సీఎం చంద్రబాబు కోరారు.

### సైబర్ క్రైమ్ బాగా పెరిగింది

రాష్ట్రంలోని ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ ఎకో సిస్టమ్‌ను నడపడానికి ఆఫ్రికాలో హెల్త్ డ్యాష్ బోర్డ్‌ల తరహాలో సామాజిక వ్యవస్థాపకతలో ఫౌండేషన్ తరపున నైపుణ్య సహకారాన్ని సైతం అందించాలంటూ బిల్స్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు కోరారు. మీ సహకారంతో స్థానికంగా ఉత్పత్తులపై ప్రపంచ ఆవిష్కరణలను అమలు చేసేలా తమ ప్రభుత్వం పని చేస్తుందని బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

# నేటినుంచి వికలాంగ పింఛన్ల పునఃపరిశీలన

## జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



విజయనగరం, వికలాంగుల పింఛన్ల పునఃపరిశీలన ప్రక్రియను గురువారం నుంచీ జిల్లాలో ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పారు. ఈ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లతో తమ ఛాంబర్‌నుంచి గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం 36,974 వికలాంగ పింఛన్లు ఉన్నాయని, వీటన్నిటినీ పునఃపరిశీలించేందుకు షెడ్యూల్‌ను ఖరారు చేయడం జరిగిందని చెప్పారు. పింఛన్ పొందుతున్న వికలాంగులు తమకు కేటాయించిన తేదీలో, ఆయా ఆసుపత్రులకు వెళ్లి పరిశీలన పూర్తి చేసుకోవాలని సూచించారు. దీనికోసం జిల్లాలోని ఐదు ఆసుపత్రుల్లో మొత్తం 13 ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శారీక వికలాంగులకోసం ఏరియా ఆసుపత్రులు గజపతినగరం, చీపురుపల్లి, రాజాం, ఎస్.కోటతోపాటు విజయనగరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జిజిహెచ్)లో పరిశీలనా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంధులకోసం రాజాం, జిజిహెచ్, మూగ, చెవిటి వారి కోసం జిజిహెచ్, ఘోషా ఆసుపత్రిలో, మానసిక వికలాంగులకోసం కూడా విజయనగరం జిజిహెచ్‌లో కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. సచివాలయ సిబ్బంది ద్వారా అందిన నోటీసుల్లో ఇచ్చిన తేదీ, సమయానికి మాత్రమే వీరు ఈ కేంద్రాలకు హాజరు కావాలని సూచించారు. పింఛన్లను రద్దు చేస్తారని అర్హులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కేవలం పునఃపరిశీలన మాత్రమే జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, జెడ్‌పి సిఈఓ బివి సత్యనారాయణ, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఎస్.జీవనరాణి, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ రాజ్యలక్ష్మి తదితరులు జిల్లా కేంద్రం నుంచి పాల్గొన్నారు.

# మార్చి 8 న జాతీయ లోక్ అదాలత్

విజయనగరం : 08.03.2025 న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో సమావేశమును ఏర్పాటు చేసిరి. శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ కంపెనీ, మార్గదర్శి చిట్స్ అండ్ ఫైనాన్స్,కపిల్ చిట్స్, శ్రీరామ్ మోటార్ ఫైనాన్స్ కంపెనీ మేనేజర్లతో మరియు కంపెనీ న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ చిట్స్ అండ్ ఫైనాన్స్ కంపెనీకి



చెందిన ఎగ్జిక్యూషన్స్ పిటిషన్ (ఇ పి ) కేసులన్నీ లోకదాలతో పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు , నోటీసులు జారీ చేసి అమలు పరిచేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలియ చేశారు . అందుకు జాతీయ లోక్ అదాలత్ ను వేదికగా చేసుకుని ఎక్కువ కేసులు రాజీ చేసి కక్షిదారులకు డబ్బు సమయం వృధా కాకుండా చూడాలని పిలుపునిచ్చిరి. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ కోర్టు జడ్జి అప్పలస్వామి గారు, అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి శ్రీ టివి రాజేష్ కుమార్ మరియు కంపెనీ అధికారులు మరియు కంపెనీ స్టాండింగ్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# వెల్నెస్ క్లినిక్ ప్రారంభం

విజయనగరం : విజయనగరం జిల్లా మహారాజ ప్రభుత్వ ఆసుపత్రిలో "వెల్నెస్ క్లినిక్" ను స్థానిక శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెడికల్





కాలేజీ సూపరిడెంట్ మరియు మహారాజా ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ ధరఖాస్తులను పరిష్కరించాలి

## -అసిస్టెంట్ సిటీ ప్లానర్లు

విజయనగరం, : పెండింగ్ లో ఉన్న లే అవుట్, భవన క్రమబద్ధీకరణ దరఖాస్తుల సమస్యలను మార్చి 31వ తేదీ కన్నా ముందుగానే పరిష్కరించాలని సిబ్బందికి అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రమణమూర్తి, హరిబాబు ఆదేశించారు. ఈ మేరకు ఈరోజు విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో సచివాలయ ప్రణాళికా కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటివరకు లేఅవుట్ క్రమబద్ధీకరణ కోసం 607 దరఖాస్తులు రాగా, వాటిలో 462 దరఖాస్తులకు అనుమతి లభించిందన్నారు. ఇంకా 145 పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. వీటిని తక్షణమే పరిష్కరించేందుకు దరఖాస్తుదారులను, లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ తోను సంప్రదింపులు జరిపి పరిష్కారం దిశగా కృషి చేయాలన్నారు. అలాగే భవన క్రమబద్ధీకరణ పథకం కింద 55 దరఖాస్తుల రాగా, 32 పెండింగ్లో ఉన్నాయని, 19 దరఖాస్తులను తిరస్కరించినట్లు చెప్పారు. 4 ధరఖాస్తులు మాత్రం మంజూరైనట్లు వెల్లడించారు. పెండింగ్లో ఉన్న 32 దరఖాస్తుదారులను సంప్రదించి త్వరితిగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. వాస్తవానికి మార్చి 31వ తేదీ వరకు ఈ పథకం కింద అన్ని దరఖాస్తులు పరిష్కరించేందుకు గడువు ఉన్నప్పటికీ అంతకన్నా ముందుగానే అవి పరిష్కారం కావాలని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన సదవకాశాన్ని దరఖాస్తుదారులు వినియోగించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో టిపిఓ అప్పలరాజు, టిపిఎస్ అనిత తదితరులు పాల్గొన్నారు.





# పరిశరాలను పరిశుభ్రంగా ఉంచాలి

## -మున్సిపల్ కమీషనర్ నల్లనయ్య

విజయనగరం, : ప్రతీ ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విజయనగరం



నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య కోరారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా బుధవారంకమిషనర్ పల్లి నల్లనయ్య 15 వ డివిజన్ లో పర్యటించారు. రాజారావు మేడ, ఇప్పిలి వీధి, అద్దేపల్లి వారి వీధి, కోలగట్ల వారి వీధి, గుంటూరు వారి వీధి, తెలకల వీధి, గొంప వీధి, గౌడ వీధి తదితర ప్రాంతాలలో ఆయన అధికారులతో కలిసి పర్యటించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి తగు ఆదేశాలు ఇచ్చారు. గొంపు వీధిలో ఉన్న సామాజిక మరుగుదొడ్లను తనిఖీ చేశారు. డివిజన్లో కొన్నిచోట్ల నిబంధనలకు వ్యతిరేకంగా చేపట్టిన నిర్మాణ పనులను తక్షణమే తొలగించాలని సిబ్బందికి ఆదేశించారు. తెలకల వీధి రామ మందిరం వద్ద ఉన్న సామాజిక మరుగుదొడ్డి ని త్వరగా ప్రారంభించే విధంగా చొరవ చూపాలని సూచించారు. ఆ ప్రాంతంలో నిరుపయోగంగా పడి ఉన్న డెబ్రిస్, ఇతర చెత్తాచెదారాలను తొలగించి పరిశుభ్ర వాతావరణంగా తీర్చిదిద్దాలని చెప్పారు. పచ్చదనం కోసం మొక్కలను నాటి అందంగా తీర్చిదిద్దాలని చెప్పారు. రహదారి మరమత్తు పనులను గుర్తించి తక్షణమే పాక్షిక మరమత్తు పనులను చేపట్టాలని ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశించారు. కోలగట్ల వారి వీధిలో కాలువకు అడ్డంకిగా నిర్మించిన నిర్మాణాన్ని తొలగించి వేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమలరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ హరిబాబు, టిపిఆర్‌ఓ సింహాచలం, సిటీ మిషన్ మేనేజర్ సన్యాసిరావు, డిఈ శ్రీనివాసరావు, పారిశుధ్య పరిరక్షకుడు అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

# నెలాఖరుకు పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ

### విద్యాశాఖ వర్క్‌షాప్‌లో కలెక్టర్ బిఆర్ అంబేద్కర్





విజయనగరం, : విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, అందరికీ ఆమోదయోగ్యమైన పద్దతిలో ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. జీవో 117 ఉపసంహరణ- పాఠశాలల పునర్‌వ్యవస్థీకరణ ప్రక్రియపై ఎంఈఓలకు, పాఠశాలల క్లస్టర్ హెడ్ మాస్టర్లకు కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం విద్యాశాఖ ఆద్వర్యంలో వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, పునర్‌వ్యవస్థీకరణ కారణంగా ఏ ఒక్క విద్యార్థీ నష్టపోకూడదని స్పష్టం చేశారు. విద్యార్ధులు పాఠశాలకు చేసే రాకపోకలు, సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. విద్యార్ధుల భవిష్యత్తుపై ప్రభావం చూపించే ఈ కార్యక్రమం ఎంతో కీలకమైనదిగా పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు కూడా ఎటువంటి నష్టం జరగకూడదని, అందుబాటులో ఉన్న భవనాలు, ఇతర మౌలిక వసతులు వృధా కాకుండా వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొనే విధంగా పునర్ వ్యవస్థీకరణను నిర్వహించాలని ఆదేశించారు. ఒకవేళ ఉపాధ్యాయులను మిగులు చూపినా, వారిని ఇతర జిల్లాలకు పంపించేది లేదని, వారి సేవలను ఇక్కడే వినియోగించుకోవడం జరుగుతుందని చెప్పారు. ప్రీ ప్రైమరీ స్కూల్క్ విషయంలో ఐసిడిఎస్ సిబ్బందితో కూడా చర్చించాలన్నారు. ఎక్కడా పొరపాట్లు జరగకుండా, ఈ నెల 25 నాటికి అత్యంత ఖచ్చితమైన జాబితాను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా విద్యాశాఖాధికారి యు.మాణిక్యం నాయుడు మాట్లాడుతూ, జిల్లాలోని పాఠశాలల వివరాలు, ప్రభుత్వ ఆదేశాలను వివరించారు. జిల్లాలో 232 ఉన్నత పాఠశాలలు, 1317 ప్రాధమిక పాఠశాలలు, 168 ప్రాధమికోన్నత పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. వీటిలో సుమారు 1,05,547 మంది విద్యార్ధులు ఉన్నారని చెప్పారు. వీరిలో 61,443 మంది ఉన్నత పాఠశాలల్లో, 31,375 మంది ప్రాధమిక పాఠశాలల్లో, 12,529 మంది ప్రాధమికోన్నత పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిపారు. ఉన్నత పాఠశాలల్లో 3365 మంది, ప్రాధమిక పాఠశాలల్లో 3317 మంది, ప్రాధమికోన్నత పాఠశాలల్లో 952 మంది ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారని చెప్పారు. ఏకోపాధ్యాయ పాఠశాలలు 303, ఇద్దరు ఉపాధ్యాయులతో నడుస్తున్నవి 221 పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ఉన్న 162 క్లష్టర్లను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా 131 క్లష్టర్లుగా మార్చడం జరుగుతుందని డిఈఓ వివరించారు. ఈ వర్క్‌షాపులో విద్యాశాఖ ఎడి గౌరీశంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగ నియామకాల డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ నోట్ అప్రూవల్ ఇవ్వండి

### వైద్య ఆరోగ్యశాఖ నియామకాల్లో ఆరోపణల వెల్లువ

### పబ్లిక్ హెల్త్, క్వాలిటీ కన్సల్టెంట్ నియామకాల్లో

### రిజర్వేషన్లకు మంగళం

### తన కొడుకు ఉద్యోగం కోసం చక్రం

### తిప్పిన ఓ పేపరు విలేఖరి

### ఉద్యోగ నియామకాల్లో ఆరోపణలు

### మూటగట్టుకున్న డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ




పార్వతీపురం, : ఇటీవల వైద్య ఆరోగ్య శాఖ పార్వతీపురం మన్యం జిల్లాలో జరిగిన నియామకాలకు సంబంధించి డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ చేసిన నోట్ అప్రూవల్ ను ఇవ్వాలని సమాచార హక్కు చట్టం ద్వారా జాతీయ మానవ హక్కుల కమిటీ, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు సమాచారం కోరారు. బుధవారం ఆయన పార్వతీపురంలోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సూపరింటెండెంట్, ఆర్టిఐ అధికారి పి.యం.కామేశ్వర రావుకు సమాచార హక్కు చట్టం సమాచారానికి చెందిన దరఖాస్తును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాకు సంబంధించిన వైద్య ఆరోగ్యశాఖ నియామకాలపై పలు ఆరోపణలు వచ్చాయన్నారు. ఆయా నియామకాలకు సంబంధించి చేసిన అప్రూవల్ నోట్ లో ఏమైనా అవకతవకలు జరిగితే తెలుసుకోవచ్చన్నారు. ఆయా నియామకాలు నిబంధనలకు పాతరేసి నగదుకు అమ్ముకున్నారంటూ పత్రికల్లో న్యూస్ వచ్చిందన్నారు . అవి ఎంతవరకు నిజమో తేల్చేందుకే సమాచార హక్కు చట్టం ద్వారా ఆయా ఉద్యోగాలు ఎంపికలో పనిచేసిన డిస్టిక్ సెలక్షన్ కమిటీ వివరాలు, ఆ కమిటీ చేసిన నోట్ అప్రూవల్ సమాచారాన్ని కోరానన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో క్వాలిటీ కన్సల్టెంట్, పబ్లిక్ హెల్త్ కన్సల్టెంట్ ఉద్యోగాలతో పాటు టిబి కోఆర్డినేటర్, మెడికల్ ఆఫీసర్, సీనియర్ డిఆర్, హెచ్ఐవి సూపర్వైజర్, అకౌంటెంట్ ఉద్యోగాలు నియామకంలో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయన్నారు . వాటి నియామకాల్లో తన కుమారుడికి ఒక ఉద్యోగం ఇప్పించుకునేందుకు పార్వతీపురానికి చెందిన ఓ పేపర్ విలేఖరి చక్రం తిప్పినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయన్నారు. గతంలో కూడా ఐటిడిఏ పరిధిలో ఉన్న ఓ విద్యాసంస్థలో గిరిజనులకు చెందిన ఒక ఉద్యోగాన్ని ఆ విలేకరి తన కూతురికి ఇప్పించుకున్నారన్నారు. గిరిజనులకు చెందిన ఉద్యోగం ఆ విలేకరి కూతురుకి ఇవ్వటం పట్ల గిరిజన సంఘాలు, గిరిజన నిరుద్యోగులు ఐటిడిఏ కార్యాలయం ముందు టెంట్ వేసి నిరసన దీక్షలు చాపట్టారన్నారు. అయినప్పటికీ ఆ విలేఖరి చెప్పినట్లే పార్వతీపురం మన్యం జిల్లాలో అధికారులు ఆడుతున్నారన్నారు. ముఖ్యంగా ఐటీడీఏ పరిధిలో గాని, వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో గాని ఏ ఉద్యోగాలు నియామకం చేపట్టినా తప్పనిసరిగా ఆ విలేకరి కి ఒక ఉద్యోగం ఇవ్వటం అధికారులు ఆనవాయితీగా పాటిస్తున్నారని ఆరోపించారు. ఈ నియామకాల్లో కూడా ఆ విలేకరి కొడుకుకి కూడా ఒక ఉద్యోగం అధికారులు కట్టబెట్టినట్లు తెలిసిందన్నారు. ఉద్యోగ నియామకాల్లో ఆ విలేఖరి చక్రం తిప్పినట్లు తెలిసిందన్నారు . గతంలో జిల్లా ఆస్పత్రిలో కూడా పలు ఉద్యోగ నియామకాల్లో ఆ విలేఖరి ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. భయంతోనే ఉద్యోగాలు ఇస్తున్నారా లేక ముడుపులు తీసుకొని ఇస్తున్నారనేది తేట తెల్లం చేసేందుకు డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ నోట్ అప్రూవల్ను అడిగినట్లు తెలిపారు. పార్వతీపురం వైద్యారోగ్య శాఖ కార్యాలయం చేపట్టిన ఉద్యోగాలకు తగిన ప్రచారం, సమయం ఇవ్వకుండా, తక్కువ సంఖ్యలో సింగిల్ డిజిట్ లో తాము అనుకున్న వారి నుండి మాత్రమే దరఖాస్తులు స్వీకరించి ఉద్యోగ భర్తీలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు . రిజర్వేషన్లు పాటించకుండా ఆ విలేఖరి కూతురు, కొడుక్కి, పలుకుబడి ఉన్న మరి కొంతమందికి అధికారులు ఉద్యోగాలు ఇచ్చినట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా వచ్చే సమాచారాన్ని బట్టి స్పష్టత వస్తుందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో నియామకాలన్నీ రిజర్వేషన్లు పాటించకుండా, నిబంధనలను తుంగలో తొక్కి ఉద్యోగ నియామకాలు చేపట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. తక్షణమే ఆ నియామకాలన్నింటిని రద్దు చేయాలన్నారు. ఆయా నియామకాలపై దర్యాప్తు నిర్వహించాలన్నారు. దీనికి కారణమైన అధికారులపై చర్యలు చేపట్టాలన్నారు. ఆ విలేఖరి కొడుకు, కూతురుకి ఇచ్చే ఉద్యోగాలపై కూడా దర్యాప్తు నిర్వహించాలన్నారు. ఆయా నియామకాలపై తక్షణమే దర్యాప్తు నిర్వహించాలన్నారు. సమాచారం వచ్చాక పక్కా సమాచారంతో ప్రభుత్వానికి ఫిర్యాదు చేయటంతోపాటు అవసరమైతే న్యాయపరమైన పోరాటానికి వెళతానన్నారు. ప్రభుత్వం స్పందించి ఆయ నియామకాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# జిల్లాలో అదనంగా ధాన్యం కొనుగోలు చేయండి.భీశెట్టి బాబ్జి



విజయనగరం, : జిల్లాలో ప్రభుత్వం అనుకున్న కొనుగోలు షెడ్యూల్ కి మించి మరో 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకి తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్ ని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు బుధవారం జేసీ ని కలిసి వినతిపత్రం అందచేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ 2024,25 సంవత్సరం కి గాను జిల్లా లో 483 ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నేటివరకు 63,916 మంది రైతులు నుండి 2,90,330 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి సుమారు 667 కోట్ల రూపాయలు చెల్లింపులు చేసారని, జిల్లాలో ఇంకా ధాన్యం కొనుగోలు పెంచాలని రైతులు కోరుకుంటున్నారని అధికారులు, ఎమ్మెల్యేలు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రభుత్వం తో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని, లోక్ సత్తాపార్టీ నుండి కొన్ని ప్రాంతాల్లో పర్యటించి ధాన్యం రైతుల సమస్యల అడిగి తెలుసుకున్నామని భీశెట్టి అన్నారు ప్రభుత్వం వెనువెంటనే పేమెంట్ వేసిందని రైతు ఆనందపడుతూనే కొంతమంది మిల్లర్ల అరచకాన్ని ఆపడంలో అధికారులు విఫలమయ్యారని రైతులు ఆరోపించారని,కొన్ని చోట్ల 40 కేజీల బస్తాకు 41 కేజీలు తీసుకున్నారని,80 గ్రాముల సంచికి అదనంగా 2 కేజీలు తీసుకున్నారని చాలా చోట్ల ఆర్బీకె సిబ్బంది మిల్లర్ల కు సహకరించి రైతులకు అన్యాయం చేశారని రైతులు ఆరోపించారని భీశెట్టి అన్నారు,మిల్లర్లను కంట్రౌల్ చేసే వ్యవవస్థ లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని,రైతులకు నష్టం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని భీశెట్టి కోరారు.

# శీతాకాల రుగ్మతలకు ఆయుర్వేదంతో ఉపశమనం

## - డాక్టర్ హేమాక్షి



సీతానగరం : శీతాకాలంలో ప్రబలే పలు ఆరోగ్య సమస్యలకు ఆయుర్వేద వైద్యంతో మంచి ఉపశమనం కలుగుతుందని బూర్జ,ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ టి. హేమాక్షి పేర్కొన్నారు.పలు ఆరోగ్య సమస్యలతో వైద్యశాలకు వచ్చిన వారికి బుధవారం ఆమె తనిఖీలు చేపట్టి ఆయుర్వేద మందులు అందజేసి వినియోగించే విధానాన్ని వారికి తెలియజేసారు. వైద్యశాల ఆవరణలో ఉన్న వివిధ రకాల ఔషద మొక్కలు,వాటి ఉపయోగాలు గురించి అక్కడ వారికి ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమాక్షి మాట్లాడుతూ ప్రతీ రోజూ ఆసుపత్రికి పలు ఆరోగ్య సమస్యలతో వస్తున్న వారికి ఆరోగ్య తనిఖీల నిర్వహిస్తున్నామని, ముఖ్యంగా ప్రస్తుత చలికాలంలో జలుబు, పడిసెము, దగ్గు,ఆయాసం, ఉబ్బసం, గొంతు నొప్పి,దంత,చర్మ సంబంధిత సమస్యలు ఉంటున్నాయని,ఇందుకు అవసరమైన మందులు ఆయుర్వేద వైద్యశాల లో అందుబాటులో ఉన్నాయని, వృద్ధులు ఎక్కువగా వినియోగించుకుంటున్నారనీ తెలియజేసారు .ప్రాచీన కాలం నుండి మన దేశ ఆయుర్వేద వైద్య విధానాలపై ఎంతో ప్రాచుర్యం ఉందనీ,ఆరోగ్యం విషయంలో ఆయుర్వేదం ఆవశ్యకతపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ ఏఎన్ఎం వై.పద్మ ,ఉన్నారు.

# మహాసభలకు ఆహ్వానంపై హర్షం



విజయనగరం, : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో జనవరి 24, 25, 26 తేదీల్లో జరగనున్న రాష్ట్ర మహాసభలకు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో పూర్వ విద్యార్థి నాయకుడైన కోట్ల కృష్ణ ను ఆహ్వానించడంపై ఆయన హర్షం వ్యక్తం చేసారు. ఈ మహాసభలకు ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉందని,ఈ సంస్థలో పనిచేసే అదృష్టం గతంలో నాకు రావడం వలన నాయకత్వ లక్షణాలను క్రమశిక్షణను భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలతో జాతి ఉన్నతి లక్ష్యాలను మరియు ముఖ్యంగా విద్యార్థుల సమస్యల మీద, విశ్వవిద్యాలయాల సమస్యల మీద రాష్ట్ర ప్రభుత్వాల పనితీరులపై నిరసన తెలుపుతూ ప్రభుత్వాల మీద ఒత్తిడి తెచ్చి ప్రజలకు విద్యార్థులకు సత్వరమే సమస్యలకు పరిష్కారం దొరికే లాగా ఎన్నో ఉద్యమాలు చేసి, విశాఖపట్నం కేంద్రంగా పనిచేయడం జరిగిందన్నారు. ఈరోజు ఉమ్మడి విజయనగరం జిల్లా కో-ఆర్డినేటర్ గా రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులుగా జనసేన పార్టీలో అత్యంత క్రియాశీలకమైన నాయకుడిగా గుర్తింపు పొందడానికి ప్రధాన కారణం గతంలో నేను పనిచేసిన సంస్థ ద్వారా నేర్చుకున్న క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు దీనికి ప్రధాన కారణమని తెలియజేస్తూ, ఎంతోమంది ఏబీవీపీలో విద్యార్థి నాయకుడిగా పనిచేసి ఈ రోజు దేశ రాజకీయ పటంలో కీలక పాత్ర పోషిస్తున్న ముఖ్య నాయకులు చాలామంది ఉన్నారని వాళ్లని ఆదర్శంగా తీసుకుంటున్నానని, ఈరోజు యువత ఎబివిపి లో పని చేస్తున్న ప్రతి ఒక్క విద్యార్థి నాయకుడు కూడా విద్యార్థుల సమస్యలను తన గలంతో వినిపించి ప్రభుత్వం ద్వారా సత్వరమే పరిష్కారం పొందేలాగా చేసుకుంటూ దేశ ఖ్యాతిని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆశిస్తూ నాకు ఆహ్వానం పంపిన ఏబీవీపీ ఆంధ్రప్రదేశ్ కార్యాలయానికి ధన్యవాదాలు తెలిపారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు.



శ్రీకాకుళం, :76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు, బందోబస్తు,భద్రత పరమైన చర్యలు చేపటాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి అధికారులను సూచించారు. ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఈ ఆదివారం ఉదయం ఏడు గంటల నుంచి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమాయత్తమైందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. బుధవారం స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్,జిల్లా జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర్ రెడ్డితో కలసి వేడుకల ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.మైదానాన్ని అత్యంత పరిశుభ్రంగా ఉంచడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రజలందరూ కూర్చొని వేడుకలను వీక్షించేందుకు సరిపడా సౌకర్యవంతమైన సీట్లు ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రజలు,ఆహ్వానితుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, అవసరమైన భద్రత, బందోబస్తు ఏర్పాట్లు చేయాలని,వాహనాల పార్కింగ్ కు స్థలాలు కేటాయింపు తదితర అంశాలపై జిల్లా ఎస్పీ మహేశ్వర రెడ్డి పోలీసులకు సూచించారు .ప్రజా ప్రతినిధులు,అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులకు ప్రత్యేక సీట్లు ఏర్పాటు చేయాలని





అన్నారు. ఈసారి ప్రత్యేకంగా స్టాళ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి వేడుకలను విజయవంతం చేయడానికి కృషి చేయాలన్నారు. ఈ పరిశీలనలో డిఆర్‌ఓ వెంకటేశ్వరరావు,ప్రత్యేక ఉప పద్మావతి, ఆర్‌డిఓ సాయి ప్రత్యూష, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, డిఆర్‌డిఏ పీడీ కిరణ్ కుమార్, డిఎస్పి సిహెచ్ వివేకానంద, డి ఎస్ డి ఓ శ్రీధర్, ఆర్ అండ్ బి ఎస్ సి జాన్ సుధాకర్ ఆయా శాఖల కీలక అధికారులు పాల్గొన్నారు.

# వికలాంగుల పింఛన్లను తొలగిస్తే ఊరుకోం

## జెడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు




విజయనగరం, : వికలాంగుల పింఛన్ల పునఃపరిశీలన పేరుతో పింఛన్లను తొలగిస్తే ఊరుకోబోమని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్, జిల్లా వైకాపా అధ్యక్షులు, భీమిలి అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు మజ్జి శ్రీనివాసరావు అన్నారు. సామాజిక పింఛన్లను తగ్గించే కార్యక్రమంలో భాగంగానే ప్రభుత్వం ఈ పునః పరిశీలన కార్యక్రమానికి తెరలేపిందని ఆయన బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో విమర్శించారు. మంచానికే పరిమితమై కదల్లేని స్థితిలో ఉన్న వికలాంగుల పింఛన్లను ఇటీవలే ఇంటింటికీ వెళ్లి పునఃపరిశీలన చేయడంతో, ఏళ్ల తరబడి పింఛన్ పొందుతున్న కదల్లేని స్థితిలో దయనీయ పరిస్థితిలో ఉన్న అటువంటి పింఛన్‌దారులంతా ఇప్పుడు తమ పింఛన్ ఉంటుందో, ఊడుతుందో తెలియక ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఇప్పుడు రూ.6వేలు పింఛన్ పొందుతున్న వికలాంగుల పింఛన్లను గురువారం నుంచీ జిల్లా వ్యాప్తంగా ప్రారంభించడానికి అధికారులు నిర్ణయించడంతో, వీరిలో కూడా ఆందోళన మొదలయ్యిందని చెప్పారు. అధికారులు ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసిన పరిశీలనా కేంద్రాలకు వచ్చి తనిఖీలు చేయించుకోవాలని చెప్పడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఎంతోమంది శారీరక వికలాంగులు తమంతట తాము ఈ కేంద్రాలకు చేరుకోవడం ఎంతో వ్యయ ప్రయాసలతో కూడుకున్నదని పేర్కొన్నారు. అలాగే మానసిక వికలాంగులను సైతం కేంద్రాలకు తీసుకురావడం చాలా కష్టమని చెప్పారు. ఈ ప్రక్రియ వికలాంగులను అన్నివిధాలా బాధించేదేనని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో ఏ ఒక్క అర్హత ఉన్న వికలాంగుని పింఛన్‌ను తొలగించినా, తమ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని మజ్జి శ్రీనివాసరావు ప్రకటించారు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com